కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :02, సంచిక : 361 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఏప్రిల్ 09, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

- జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



**అహ్మదాబాద్,9(తెలుగు వెలుగు):** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక



సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ-పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా-ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే వివరాలు 2లో



## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

### పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు

**అమరావతి,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు వివరాలు 2లో

## 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

- టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ
- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కెసిఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం
- మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ-డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ-ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూతప్రాయంగా వివరాలు 2లో

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ.. ఉరిశిక్ష వేసిన హైకోర్టు



## కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల



## విచారణకు సహకరించండి

### - మన్నె క్రిశాంక్‌కు హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** కంచె గచ్చిబౌలి భూముల విషయంలో నకిలీ వీడియోల ప్రసారంపై విచారణకు సహకరించాలని భారాస నేత మన్నె క్రిశాంక్ ను హైకోర్టు ఆదేశిం చింది. ఆయన పిటిషన్‌పై హైకోర్టులో మంగళ వారం విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల ఘటనలో నకిలీ వీడియోలు వైరల్ చేశారని పోలీసుల ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివే యా లని క్రిశాంక్ హైకోర్టును ఆశ్రయి ంచారు. దీని పై విచారణ చేపట్టిన కోర్టు.. విచారణకు సహ కరించాలని ఆయనను ఆదేశించింది. కొణతం దిలీప్‌నకు నోటీ-సులు జారీ చేయాలని పోలీ సులను ఆదేశించి.. తదు పరి విచార ణను 4 వారాలకు వాయిదా వేసింది. ఒకే ఘటనపై నాలు గు ఎఫ్ఐ ఆర్‌లు నమో దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వెల్లడించా రు. రాజకీయ దురుద్దేశంతోనే కేసులు పెట్టారని పేర్కొ న్నారు. సోషల్ మీ డియాలో కంచ గచ్చిబౌలి భూముల ఘటనపై ఏఐ వీడియోలు, ఫొటోలు పోస్ట్ చేసి వైరల్ చేశారని.. సీఎంపై అనుచిత పోస్టులు పెట్టారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.

## పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలి: సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడికి జరిగిన ప్రమాద వార్తపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం శంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ షాక్‌కు గురయ్యారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తన ట్విట్టర్ ఖాతాలో సిఎం రేవంత్ పోస్ట్ చేశారు. పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగి, శంకర్ గాయాల పాలయ్యాడు. **గాయాల పాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి: మంత్రి కొండా సురేఖ..** అగ్ని ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె పోస్టు చేశారు. పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదానికి గురవ్వడం ఆందోళనకరమని ఆమె పేర్కొన్నారు. గాయాలపాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులను కోరుతున్నానని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు



## మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

### - టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి



**న్యూఢిల్లీ,9(తెలుగు వెలుగు):** మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట నిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళ వారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసిన ందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పర్యటనముగిసినతర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

# కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

## - కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ



**హైదరాబాద్,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేం దుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ

## - మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు- తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థం తగ్గిపోయి ంది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవా ల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.



# పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళు గా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్య్ర సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్‌లు పాల్గొన్నారు.

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది.రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నా మని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

**హైదరాబాద్,9(తెలుగు వెలుగు):** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్




అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్,ఏప్రిల్9(తెలుగు వెలుగు):** తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)



అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక పక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీ-చర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీ-వల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం..

**• వెలిజర్ల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం**

**ఫరూఖ్‌నగర్:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముఖ్య రహదారులపై భక్తిశ్రద్ధలతో సాగిన రథయాత్రను పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ...శ్రీరాముని ఆదర్శ జీవితం మనకు నైతిక విలువలు, ధైర్యం, ధర్మబద్ధత మరియు క్రమశిక్షణ అనే గొప్ప మార్గాలను చూపిస్తుంది. శ్రీరాముని ఆశీస్సులతో మన కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని, సమాజంలో సమానత్వం, నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. రథోత్సవం సందర్భంగా భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ, మహిళలు బతుకమ్మలు ఆడి భక్తి ఉల్లాసంతో పాల్గొన్నారు. పుష్పాలతో అలంకరించిన రథం, విద్యుద్దీపాలతో ముస్తాబు చేసిన వీధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు వాడ్యాల సుధాకర్ రెడ్డి, కరణం రాములు, మాజీ ఉప సర్పంచ్‌లు వెంకటయ్య, ఈరమోని



రాజు, కావాలి జగన్, కావాలి చిన్న నర్సింహులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు కావాలి నర్సింహులు, అనిమి గణేష్ గౌడ్, ఆర్. బాబు నాయక్, జాంగారి రవి, దొడ్డి శ్రీనివాస్, కటికెల తిరుపతి యాదవ్, జాంగారి జంగయ్య, అనిమి శివరాజు గౌడ్, దొడ్డి రవీందర్, మధుసూధన్ రెడ్డి, మేక నరేందర్ రెడ్డి, అనిమి బాలరాజు గౌడ్, దొడల వెంకటేష్ యాదవ్, పోలేపల్లి విష్ణు గౌడ్, నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.అలాగే, అనిమి ముకుంద గౌడ్, మట్ట వెంకటేష్ గౌడ్, కావాలి యాదయ్య, కందురి ముకుంద గౌడ్, తూప్పరి కుమార్, కావాలి జంగయ్య, మేక ప్రశాంత్ రెడ్డి,



దొడాల శివ కుమార్, మంగలి నరేష్, దోడాల విష్ణు యాదవ్, తుప్పారి నరేష్, అనిమి అఖిల్ గౌడ్, సంగెం నర్సింహులు గౌడ్, జనుముల యధయ్య, కావాలి లక్ష్మయ్య, దాస్య నాయక్, శ్రీను నాయక్, తుప్పరి వెంకటయ్య, పెంటయ్య, వట్టెల మహేష్ యాదవ్, రాధాకృష్ణ, దోడాల రఘుపతి, దామర్లపల్లి యదయ్య, రవి యాదవ్, అనిమి మహేష్ గౌడ్, కటికేల నవీన్, కావాలి యుగంధర్, పల్లటి ప్రవీణ్, మట్ట జంగయ్య, సాయి, నవీన్, తమ్మలి శివ, తుప్పరీ రమేష్, వడ్ల శ్రీనివాస్, వడ్ల భాస్కర్, కమ్మరి యాదగిరి, లింగా చారి తదితరులు పాల్గొన్నారు.వెలిజర్ల గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువ కులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థు లు ఉత్సాహంగా పాల్గొనిఈరథోత్సవాన్నివిజృంభణతో నిర్వహించారు.

# బీజేపీ.... భారతీయ జనద్రోహుల పార్టీ..

**• బిజెపిపై కాంగ్రెస్ నేతల ధ్వజం..**
**• గ్యాస్, పెట్రోలు ధరలు ఎలా పెంచుతారని ప్రశ్న..**
**• తెలంగాణ కేంద్ర మంత్రులు రాష్ట్రానికి చేసింది ఏమిటి..?**
**• ఢిల్లీకి వెళ్లి సలాం కొట్టడం తప్ప కేంద్ర మంత్రులు చేసిందేమీ లేదు..**
**• మత విద్వేషాలు రెచ్చగొట్టి చిచ్చు పెడుతున్నారు...**
**• బిజెపికి ప్రజలే బుద్ధి చెబుతారు..**
**• కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి .రఘు**

అధిక ధరలను సామాన్యులు, నిరుపేదల తలపై రుద్దుతూ భారతీయ జనతా పార్టీ భారత జన ద్రోహుల పార్టీగా మారుతుందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన కోఆర్డినేటర్ పి .రఘు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదల కోసం స్వచ్ఛభారత్ తీసుకువస్తామంటూ అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు ధరలు పెంచుతూ దగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు సిలిండర్, పెట్రోలు ధరలు పెంచిన ఈ ప్రభుత్వం మరోసారి పెంచి సామాన్యులను నట్టేట ముంచిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 16 వేల కోట్ల లీటర్ల పెట్రోలు ఇంధనాన్ని వాడడం జరుగుతుందని, ఈ ధరల పెంపు



కారణంగా 32 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గితే ఇక్కడ మాత్రం ఇంధనం ధరలను ఇష్టారాజ్యంగా పెంచడం సిగ్గుచేటు అన్నారు. సౌర జాతి, బహుళ జాతి సంస్థలను పోషించేందుకు బిజెపి ప్రజల పట్ల నిరంకుశత్వాన్ని పాటిస్తోందన్నారు. 15 నెలల కాలంలో 9సార్లు పెట్రోల్ ధరలు పెరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గ్యాస్ ధరను రూ.500కే కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, దీనివల్ల ప్రభుత్వంపై భారం పడితే ప్రజలపై పడినట్లు కాదా.. అని ప్రశ్నించారు. అదేవిధంగా సబ్సిడీకి అవకాశం లేని ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైల్వే స్టేషన్లు, స్టీల్ ప్లాంట్లు, విమానాశ్రయాలు.. ఇలా అన్ని రంగాలను ప్రైవేటుపరం చేసి బడా వ్యాపారాలను పోషిస్తున్న బిజెపి వ్యవహారాన్ని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, యువనేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రశ్నించిన సంగతి గుర్తు చేశారు. ఇక్కడ కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని ఢిల్లీ వెళ్లి అక్కడ సలాములు కొట్టి వస్తారే తప్ప ఇక్కడ సమస్యలు చెప్పరని ఎద్దేవా చేశారు. బిజెపిపై పోరాటానికి కాంగ్రెస్ సమాయత్తమవుతుందని, సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. మాజీ పురపాలక చైర్మన్ అగ్గునూరు విశ్వం, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్యయువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, గంగమోని సత్తయ్య, దిలీప్ పాల్గొన్నారు.

# సత్యం చారిటబుల్ ట్రస్ట్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు...

**• ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సత్యం చారిటబుల్ ట్రస్ట్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ వెల్లడించారు. నగరంలోని రైలు విహారు లో గల విభావరి టవర్స్ బిల్డింగ్ లో నివాసముంటున్న చిన్నారులు అందరికీ శ్రీరాముడి ప్రియమైన ప్రసాదం అయినటువంటి పానకం, మంచినీళ్ల ప్యాకెట్లు సత్యనారాయణ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మురికివాడల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామని చెప్పారు.చిన్నారులు అందరూ బాగా చదువుకోవాలని, మంచి అభివృద్ధిలో రావాలని, ఆ దేవుని అండదండలు వారికి పుష్కలంగా ఉండాలని ఆ శ్రీరామచంద్ర ప్రభుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసినారు. అలాగే, ప్రతి కుటుంబం కూడా సంపూర్ణ సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఎల్లప్పుడు కలిగి ఉండాలని ఆ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసినారు.అలాగే ట్రస్ట్ సెక్రటరీ అరవింద్, దివ్య దంపతులు ప్రజలందరి మేలు కోరుకొని, లోకకళ్యాణార్థం, గ్రామంలోని ప్రజలందరి సమక్షంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం జరిపించారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ, సత్యం చారిటబుల్ ట్రస్ట్ తరపున, సంవత్సరమంతా, మరిన్ని మంచి కార్యక్రమాలు జయప్రదంగా దేశమంతటా ఎల్లప్పుడూ జరగాలని,ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నామని తెలియజేసినారు.



# భాజపా 45ఏండ్ల ప్రస్థానం...

**• పార్టీ జెండా ఎగురవేసిన మాధవరం కాంతారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ సునామీ సృష్టిస్తోందని ఎవరికి వారు స్వచ్ఛందంగా పనిచేసే కార్యకర్తల పార్టీ గా ప్రజల్లో గుర్తింపు పొందిందని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుంద నీ కూకట్పల్లి బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో డివిజన్ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో పోలోంగ్ బూత్ నెంబర్ 182,183,184 నందు నిర్వహించిన భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కాంతారావు మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధకారం అస్తమిస్తుంది సూర్యుడు ఉదయిస్తాడు కమలం వికసిస్తుంది అని అన్నారు. సరిగ్గా 45 ఏళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అటల్ బిహారి వాజ్ పేయి ప్రసంగంలో మాటలు ఇవనీ 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీ అవతరించిందనీ గుర్తుచేశారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని అన్నారు. భాజపాలో కుటుంబ, వారసత్వ ఛాయలు ఉండవని, ప్రతి కార్యకర్త ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే భారతమాత ముద్దు బిడ్డలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు గున్నల వినోద్, భగవాన్ రెడ్డి సదానంద్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ కొనిచర్ల వినోద్,బి జె వై ఎమ్ అధ్యక్షుడు శివాచారి, ప్రధాన కార్యదర్శి ఆకుల రాము, వేణుగోపాల్,రాజేందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చారి, రేణుక, లక్ష్మీ ,నాగమణి,విజయ్, నర్సింగ్ ,సీతారాం మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.



## డంప్ యార్డ్ ఏర్పాటుతో ప్రకృతిని నాశనం చెయ్యొద్దు



**గుమ్మడిదల:** నల్లవల్లి ప్యారానగర్ డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్ష 63వ రోజుకు చేరుకున్నది.రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల గ్రామస్తులు ఆనంద్, సత్యనారాయణ,శంకర్ రావు,ఏవీ. రమణ, సీతారాం సంఘీభావం తెలిపారునిరసన దీక్షలో మండల జేఏసిసభ్యులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, చిమ్ముల నరసింహా రెడ్డి, అమ్మగారి సదానందరెడ్డి,లలిత, రమణరెడ్డి,బిక్షపతి రెడ్డి, సూర్యనారాయణ,మంద భాస్కర్ రెడ్డి,వాసుదేవరెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి,ఆంజనేయులు, నల్తూరుయాదగిరి,కుంటిమల్లేశ, ఆయుబ్, బీరప్ప, మదయాదగిరి, ఉషన్న సాయి,జేఏసీ నాయకులు తదీతరులు పాల్గొన్నారు.





తెల్లాపూర్ బీరప్ప జాతర సందర్భంగా ఈరోజు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారిని తెల్లాపూర్ కురుమ సంఘం వారు జాతర ఆహ్వానపత్రిక ఇచ్చి అవ్హానించడమైనది

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు,ఎంజెపి పాఠశాలకు ఎంపికైన మైసగళ్ళ అర్చన



వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఏప్రిల్ : 08 **బంట్వారం:**బంట్వారం మండల కేంద్రానికి చెందిన మైసగళ్ళ అర్చన ఎంజెపి బీసీ వెల్ఫేర్ పాఠశాలకు ఎంపికైనట్లు మంగళవారం కుటుంబ సభ్యులు తెలిపారు, బంట్వారంలోని ఎస్ కే బి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం నాలుగవ తరగతి చదువుతూ 5వ తరగతి లో ప్రవేశానికి గురుకులానికి సంబంధించిన పరీక్ష రాసి బూరాన్ పూర్ ఎంజెపి పాఠశాలలో సీటు సంపాదించుకున్నందుకు ఎస్ కే బి పాఠశాల యజమాన్యం తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

## సిఐ రవీందర్ రెడ్డి'కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి



**బొల్లారం:** బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా మున్సిపల్ యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వాడలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు అన్నివేళలా కృషి కృషి చేస్తు, ప్రజల ఫిర్యాదులకు తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని పోలీసులకు అందిస్తామని తెలిపారు. స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, రమణయ్య గారు, సాంబయ్య గారు, రఘుపతి రెడ్డి గారు, శ్రీను గారు, పోలీస్ శాఖ సిబ్బందిలు పాల్గొన్నారు.



# దేశం పట్ల అంకితభావం దేశభక్తి కలిగినటువంటి ఏకైక పార్టీ బిజెపి...

**• బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** దేశంపట్ల అంకితభావం, దేశభక్తి కలిగినటువంటి ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు. భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ , శ్రీశ్రీ నగర్ ప్రధాన కుడలి వద్ద ఉన్న పార్టీ జెండాను పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశాన్ని సంరక్షించే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే, దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిస్వార్ధంగా పనిచేస్తా రన్నారు. దేశం పట్ల అంకితభావం దేశభక్తి కలిగినటువంటి పార్టీ కేవలం బిజెపి మాత్రమేనని, భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో విశ్వ గురువుగా అవతరించబోతుంధని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కొత్తురి రమేష్, డివిజన్ మాజీ అధ్యక్షుడు జి.రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, బాలనగర్ డివిజన్ లోని బిజెపి నాయకులు,కార్యకర్తలు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో బిజెపికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ...


**• అల్లాపూర్ జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనగా వారికి డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వివేకానంద నగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సాయి చంద్ బిజెపి జెండాను ఆవిష్కరించగా డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ భారత్ మాతాకీ జై ! బిజెపి జిందాబాద్ ! అని జయ జయ నినాదాలు చేశారు. అనంతరం ఆనాడు పార్టీ కోసం అమరులైన నాయకులను కార్యకర్త లను వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారని, వారికి సరైన సమయంలో మంచి సముచిత స్థానం కల్పిస్తారని తొందరపాటు నిర్ణయాలు మంచివి కావాలని తెలియజేశారు. ఐదు సంవత్సరాలు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితరేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని దేనని, రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీని రోజు రోజున ఆదరిస్తున్నారని దానికి ఉదాహరణ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకోవడం అని రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు మరియు వివేకానంద నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శ్రీ కృష్ణ యాదవ్‌ని బిందేశ్వర ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్‌కు ఆహ్వానించిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ..

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ,యాదవ రాజ్యాధికార సాధన సమితి ఫౌండర్ అధ్యక్షులు నాగార్జున గారి ఆధ్వర్యంలో తేదీ 13 ఏప్రిల్ 20 25 ఆదివారం బీపీ మండల్ అవార్డ్స్ ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫంక్షన్కు ఎంతోమంది పెద్దల్ని ఆహ్వానించడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ పెద్దలందరినీ ఆహ్వానించి నందున అందులో భాగంగా పేదల పెన్నిధి బీసీ ముఖ్య నాయకుడు మాజీ మంత్రివర్యులు శ్రీకృష్ణ యాదవ్ గారిని మండల్ అవార్డ్స్ ఫంక్షన్ కు మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. బిపి మండల్ ఫంక్షన్ కు హాజరై విజయవంతం చేయుటకు సహాయ సహకారం అందించాలని కృష్ణ యాదవ్ గారిని కోరడం జరిగింది. మొట్టమొదటిసారి బీసీల ఆరాధ్య దైవమైన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 27% బీసీలకు రిజర్వేషన్ ఇప్పించడమే కాకుండా పేదలందరికీ అభివృద్ధి పదంలో వచ్చుటకుగాను 40 సిఫార్సులను బీసీ చైర్మన్ గా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియజేయడం జరిగింది అందుకుగాను బీపీ మండల్ జ్ఞాపకార్థం ఈ అవార్డు ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ నిజాం కాలేజీకి ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగింది కృష్ణ యాదవ్ గారు కూడా ఈ ఫంక్షన్ను సహకారం అందిస్తూ నా స్నేహితులు అభిమానులు అందరితోపాటు నేను పాల్గొని విజయవంతం చేస్తానని బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది బేరి రామచంద్ర యాదవ్ మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ తప్పక రావాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొనడం జరిగింది



# బిఆర్ఎస్ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయండి: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బి.ఆర్.ఎస్ పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి క్యాంపు కార్యాలయంలో శేర్లింగంపల్లి నాయకులతో ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవుతు ఉన్నారని చెప్పారు. ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు నాయకులు ప్రజలను స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, వాళ్ల హరీష్ రావు, కలిదిండి రోజా, రామకృష్ణ, గోపా శ్రీనివాస్, పి శ్రీకాంత్, కలీం , సిద్ధం శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, సంజీవరెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# భాజపా 45ఏండ్ల ప్రస్థానం...

**• పార్టీ జెండా ఎగురవేసిన KTR**







**తెలుగు వెలుగు ప్రతినిధి చేర్యాల:** ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ సునామీ సృష్టిస్తోందని ఎవరికి వారు స్వచ్ఛందంగా పనిచేసే కార్యకర్తల పార్టీ గా ప్రజల్లో గుర్తింపు పొందిందని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుంద నీ జనగాం బిజెపి అసెంబ్లీ నాయకులు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాలను బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు సౌడ రమేష్ గారి సూచన మేరకు, చేర్యాల మున్సిపాలిటీ లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం లను పోలింగ్ బూత్ 36,41,47 లలో బీజేపీ నాయకులు కర్క తిరుపతి రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, వినయ్ లు పార్టీ జెండా ఆవిష్కరణ చేసినారు. భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పట్టణ అధ్యక్షులు మన్నే సత్యవర్ధన్, పుర్మ సంజీవరెడ్డి, నాయకులు కుర్రారం బాలనర్సయ్య, కొట్టె చంద్రమౌళి, పాము వెంకటేశం, ఇర్రి ఉమాసురేష్ రెడ్డి లు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధకారం అస్తమిస్తుంది సూర్యుడు ఉదయిస్తాడు కమలం వికసిస్తుంది అని అన్నారు. సరిగ్గా 45 ఏళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అటల్ బిహారి వాజ్ పేయి ప్రసంగంలోని మాటలు ఇవనీ,1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీ అవతరించిందనీ గుర్తుచేశారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని అన్నారు. భాజపాలో కుటుంబ, వారసత్వ ఛాయలు ఉండవని, ప్రతి కార్యకర్త ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే భారతమాత ముద్దు బిడ్డలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

# కె.పి.హెచ్.బీ కాంగ్రెస్ నాయకుడిపై కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులను వేధిస్తున్నాడని కె.పి.హెచ్.బి పియస్‌లో కేసు నమోదు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అనుచరుడు గాదే శివ చౌదరి అనే వ్యక్తి మహిళలను కార్యకర్తలను వేధిస్తున్నాడని కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడు గాదె శివ చౌదరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిసింది. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులను కార్యకర్తల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని వద్ద నుండి ఫోన్ సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా, ఇతను మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని, పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఇప్పటికే హై కమాండ్ కు సమాచారం పంపినట్లుగా బాధితులు తెలుపుతున్నారు. ఇంతేకాక గతంలో బాలాజీ నగర్ లో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు కాలనీవాసులు ఇల్లు ఖాళీ చేసి పంపించినట్లుగా బాధితులు తెలుపుతున్నారు. ప్రస్తుతం కె.పి.హెచ్.బి కేంద్రంగా అధికార పార్టీ అండదండలతో కార్యకలపాలు జరుపుతున్నట్లుగా ఇల్లీగల్ దందాకు పాల్పడుతున్నట్లుగా పలువురు ఫిర్యాదు చేసినట్లుగా బాధితులు తెలుపుతున్నారు.

# తెలంగాణ భవన్లో పార్టీ సమావేశంలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభ కి సంబంధించిన దిశా నిర్దేశం సమావేశంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణ రావు, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, వాణి దేవి, శంబీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శే లింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకాక్‌లో జాబ్ అని చెప్పి ఏజెంట్లు మోసం

**- ఏజెంట్ల చేతిలో మోసపోయిన యువకులు**

**కాటారం: ఏప్రిల్ 8:** మంథని నియోజకవర్గం మహా ముత్తారం మండలంకి చెందిన అజ్మీర సంతోష్,లవుడియా విజయ్,యువకులను బ్యాంకాక్ లో జాబ్ అని చెప్పి తీసుకెళ్లి మయన్మార్ దేశంలో పాస్పోర్ట్ లు తీసుకొని ఏజెంట్లు ఇలా మోసం చేశారని. దిక్కుతోచని పరిస్థితులలో కుటుంబ సభ్యులు చింతిస్తున్నారు. మయన్మార్ దేశంలో చిక్కుకున్న తమ పిల్లల్ని తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి,రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబుకి కలిసి చెప్పుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మా పిల్లల్ని ఇంటికి చేర్చాలని పిల్లల తల్లిదండ్రులు ప్రాధేయపడ్డారు. క్రితంలో ఇలాగే జరిగినప్పుడు బాధితులని గత ప్రభుత్వం క్షేమంగా ఇంటికి తీసుకొచ్చారని ఈసారి కూడా ప్రభుత్వం తమ వంతుగా బాధ్యత తీసుకొని అక్క డ చిక్కిపోయిన మా పిల్లల్ని కాపాడాలని మొర పెట్టుకున్నారు.

# 24న ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాల విడుదల..!!

**మరిపెడ, ఎప్రిల్ 8:** తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు ప్రభుత్వం కీలక తేదీని ఖరారు చేసింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ప్రకారం, ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఫస్టియర్), ద్వితీయ సంవత్సరం (సెకండియర్) ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించగా, మొత్తం 9,80,978 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పటికే మూల్యాంకన ప్రక్రియ ఏప్రిల్ 10వ తేదీ నాటికి పూర్తయింది. ప్రస్తుతం మార్కుల నమోదుతో పాటు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా కసరత్తు కొనసాగుతోంది. కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో, అధికారులు ఫలితాల ప్రకటనకు రెడీ అయ్యారు.

# బార్ అసోసియేషన్ కార్యదర్శులకు సన్మానం

**కోరుట్ల ఏప్రిల్ 8:** మెట్ పల్లి బార్ అసోసియేషన్ నూ తనంగా ఎన్నికైన ప్రధాన కార్యద ర్శి పసునూరి శ్రీనివాసు మరియు సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందా స్ లను ఘనంగా జిల్లా అథ్లెటిక్స్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో సన్మా నించడం జరిగింది.వీరు ఎన్నిక అ భినందినీయమని న్యాయవాది వృ త్తిలో అత్యున్నత స్థాయిలో ఎదగా లని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్త య్య రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో క్రీడా ఉపాధ్యాయులు ఎడ్లపు రం అంజయ్య, బైకని కొమురయ్య, మారిపెల్లి కార్తీక్, సీనియర్ క్రీడాకా రులు తోకల నరేష్,ముషీర్ తదిత రులు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 09 ఏప్రిల్ 2025



## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి**

**మహబూబాబాద్, ఏప్రిల్.08:** 2024-25వ సంత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న (SC/ST/BC/OC/EBC) విద్యార్ధులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు 31.05.2025 తేదీ లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి మంగళ వారం రోజున ప్రకటనలో తెలిపారు.

## గంగాధర ఆదర్శ పాఠశాలలో క్రీడ సామాగ్రి చోరీ



**గంగాధర ఏప్రిల్ 8:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం న్యాలకొండన్నపల్లి ఆదర్శ పాఠశాలలో చోరీ జరిగినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. ఈ నెల 5 న సీసీ కెమెరాలు పాఠశాలలు ఏర్పాటు చేయగా. వాటిని నిన్న పర్యవేక్షించే క్రమంలో నిన్నటి/ మొన్నటి దృశ్యాలు కనిపించడం లేదు అని కెమెరా ఉన్న ప్రదేశం చూస్తే కెమెరా కూడా లేదు మరియు క్రీడ రూమ్ ను పరిశీంచగా క్రీడలకు సంబంధించిన బ్యాట్లు, వికెట్లు, మరియు గడియారాలు. చోరీ అయాయి అని గుర్తించి, స్థానిక గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ.. వీటి మొత్తం విలువ సుమారు 15000/- వరకు ఉండొచ్చు అని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు, అలాగే కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేస్తాం అన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే...





**రామడుగు, ఏప్రిల్ 08 :** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ఎల్కేజీ యూకేజీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై చిన్నారులకుగ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.. అనంతరం ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ అంతర్జాతీయ సభ్యులు వసంత్ కుమార్ చైర్మన్ నరేందర్ రెడ్డి చేతుల మీదుగా గ్రీన్ బ్లూ ఆరెంజ్ బ్రౌన్ బెల్టులు కరాటే సర్టిఫికెట్లను విద్యార్థులకుప్రధానం చేశారు. విద్యార్థులు కరాటే ప్రదర్శనలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**● సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



**కురవి, ఏప్రిల్ 08:** కేంద్ర ప్రభుత్వం ఒకేసారి 50 రూపాయలు పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేశారు కొరివి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గృహ వినియోగదారులు వినియోగించే సిలిండర్ ధర 50 రూపాయలు పెంచడం తో రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలు, వీరు కాకుండా మరో పదకొండు లక్షల మంది ఉజ్వల లబ్ధిదారుల పై కూడా ఈ ఆర్థిక భారం ప్రభావం పడుతుందని, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సంకాలను పెంచుకుంటూ ప్రజలకు కలిగే ప్రయోజనాన్ని కేంద్ర ప్రభుత్వమే తన ఖాతాలో వేసుకుంటూ వాహనదారులకు ఎలాంటి ప్రయోజనం చేకూరకుండా చేస్తున్నాయని విమర్శించారు2014తో పోల్చితే అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు 41% మేర తగ్గిన తరుణంలో ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించడానికి బదులు రెండు రూపాయల చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచడాన్ని ప్రజలను మోసం చేయడమేనని అన్నారుఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, నిలిగొండ నాగేశ్వరరావు, బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి నియామకం



**ఇల్లంతకుంట,ఏప్రిల్8:** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక పత్రాన్ని భాస్కర్ రెడ్డికి అందజేశారు. ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో మార్పులకు శ్రీకారం చుడతామని, కొత్తవారికి ప్రాధాన్యత కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగిన బి.రాఘవ రెడ్డి పార్టీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని నూతన అధ్యక్షునిగా నియమించారు. ఇల్లంతకుంట మండలం సిరిసిల్ల జిల్లా పరిధిలోకి ఉండటంతో ఆ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.

## నా మరణమూ మంచి కారణం కోసమే వుండాలి

**ఢిల్లీ,ఏప్రిల్ 8 :** బీసీ సోదరులారా ! బీసీ ఆజాది ఆమరణ నిరహార దీక్ష నా అసమర్థత మీద నేను చేసుకునే పోరాటం, నా బీసీ సోదరుల బానిసత్వ మనస్తత్వం మీద నేను చేసే పోరాటం, నా శత్రువులైన ఆధిపత్య కులాల మీద ఇది నైతిక పోరాటం. ఐతే కొందరు నా మీద ప్రేమతో కూడా వద్దంటారు. ఇక భార్య బిడ్డ బంధుమిత్రులు అందరూ వద్దనే వారే. మరి కొందరు మోడీ ప్రభుత్వం మొండి ప్రభుత్వమని ప్రాణాలు పోగొట్టుకోవడం తప్ప నీవు చేయగలిగిందేమీ లేదంటారు. మరికొందరు బోధించు సమీకరించి పోరాడు అంటూ బోదించడమే జీవిత కాలపు వృత్తిగా వుంటారు. ఏసీ గదుల్లో, ఏసీ కారుల్లో తిరిగే సో కాల్డ్ మేధావులు మాత్రం ప్రజల్ని ఉద్ధరించే ఫోజులు కొడుతూ పోరాడుతున్నోన్ని నిరుత్సాహ పరుస్తారు. మరొకరు సైన్యాన్ని సమీకరించుకోకుండానే యుద్ధం ప్రకటిస్తే ఎట్లా అంటారు. నాకొకటి తెలియక అడుగుతాను. యుద్ధం చేయాలని నాకేమైనా సోకా సోదరులారా ! పైగా ఇది నేను ప్రకటించిన యుద్ధం కాదు. శత్రువు నిరంతరం మన జాతుల మీద చేస్తున్న యుద్ధానికిది ప్రతి ఘటనా యుద్ధమే. యుద్ధం రెండు రకాలు. ఒకటోది సైన్యాన్ని సమీకరించి అనువైయిన సమయాన్ని ఎంచుకుని చేసేది. రెండవది ప్రతిఘటనా యుద్ధం శత్రువు చేస్తున్న దాడిని తక్షణమే ప్రతిఘటిస్తూ సైన్యాన్ని సమీకరించుకోవడం. శత్రువు నిరంతరం దాడులు చేస్తుంటే పండుకుని సమాజం మేల్కొన్నంక పోరాడుదామంటే కుదరదు. అదేదో సినిమాలో సమయం లేదు మిత్రమా మరణమో శరణమో అన్నట్టు ప్రతిఘటన యుద్ధాన్ని కొనసాగించాల్సిందే. గత ఐదు సంవత్సరాల నుండి మమ్మల్ని లెక్క చేయిండ్రన్ని మొత్తుకుంటూనే వున్నాం. అన్ని రంగాలలో బీసీ సమాజాన్ని అణచి వేస్తుంటే చూస్తూ కూర్చుందామ ! ఎవరికి దొరికిన ఆయుధంతో వారు పోరాడాలి. ఆకలి బరిస్తం కాని అవమానాన్ని బరించలేం. లెక్క చేయకపోవడం అవమానం కాదా. నేను విప్లవోద్యమం లో నా పేరు మార్చుకుని పని చేసిన వాడిని. విప్లవోద్యమం లో చనిపోయిన తర్వాత మాత్రమే ఒక వీరుడి ఊరూ పేరూ తెలుస్తాయి. ఎటువంటి పేరు ఆశించి ఈ దీక్షలు చేయడం లేదు. ఎన్నో ప్రమాదాలు నా తల వెంట్రుకలను రాసుకుంటూ పోయినాయి. ఇప్పుడప్పుడే నా మరణం వుండక పోవచ్చు. అదెప్పుడైనా కాని నా మరణమూ మంచి కారణం కోసమే అయి వుండాలి.**నమస్కారములతో...బత్తుల సిద్దేశ్వర పటేల్ 9704672813**



## ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

**● జీవితం జీవించ డానికే ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు... సుప్రీం కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ**



**ఢిల్లీ,ఏప్రిల్ 8 :** జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఎన్ని కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు న్యూఢిల్లీ,మ్యాక్స్ ముల్లర్ మార్గ్ లోని దేశ్ ముక్ ఆడిటోరియంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక వేత్త, రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ అధినేత మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో లీగల్లీ వీర్ ఫేమ్ వీర్ రెడ్డి తో కలిసి పాల్గొని ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ గోపాల గౌడ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకు పోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. లీగల్లీ వీర్ చిత్ర కథానాయకుడు వీర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అశోక్ పరికిపండ్ల రెండు తెలుగు రాష్ట్రాలలో గత 25 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది ప్రకాష్ సింగ్, లీగల్లీ వీర్ చిత్ర హీరోయిన్ లికిత గోయల్ ,ఢిల్లీ యూనివర్సిటీ ఆచార్యులు వసంత్ మిత్ర, డాక్టర్ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు





**సీరోల్, ఏప్రిల్08:** మండలంలో కాంపల్లి, సీరోల్, రూప్ల నాయక్ తండా, చింతపల్లి, మన్నెగూడెం, రేకుల తండా,చుట్టూ గ్రామాలలో ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు సంబరాలు జరుపుకోవడం జరిగింది. పార్టీలకు అతీతంగా పనికి ఆహార పథకం లో, కుల మత భేదాలు లేకుండా, చర్చిలో, దేవాలయాలలో, ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి పుటిరోజు వేడుకలు జరుపుకున్నారు. మండలాల్లోనీ ప్రాథమిక హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ , నిరుపేద కుటుంబాలకు, నిత్యవసరతవస్తులు, దుప్పట్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ మాట్లాడుతూ మంగళం వారం రోజున మహానుభావుడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం మన అదృష్టమని ఈ కార్యక్రమంలో తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు భూపాల్ నాయకులకు ఉండాలని కొనియాడారు. మరి ముఖ్యంగా సీరోల్ మండలానికి ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి ఎంతో అభివృద్ధికి ముందు అడుగు వేసిన మహానుభావుడు భూపాల్ నాయక్. భూపాల్ నాయక్ తో పాటుఅతని యొక్క సహోదరుడు డాక్టర్ వివేక్ మరెన్నో కార్యక్రమానికి నాంది పలికిన విషయము సీరోలు మండలానికి విద్యార్థులకు పట్ల, రైతుల పట్ల, వరద బాధితులకు, గ్రామదేవతలకు , పాఠశాలలకు,లక్షలాది రూపాయలు సహాయం చేసిన ఘనత భూపాల్ నాయక్ కు దక్కుతుంధని తెలిపారు. భూపాల్ నాయక్, డాక్టర్ వివేక్ కు సీరోల్ మండలం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. మంగళ వారం రోజున పుట్టిన రోజు సందర్భంగా పండ్ల పంపిణీ, నిత్యవసరత వస్తువుల, దుప్పట్ల పంపిణీ, ఘనంగా కేక్ కటింగ్ చేసే కార్యక్రమం సిరోల్ మండలంలో సంబరాలు జరూపుకున్నారు. ఈట్టి కార్యక్రమంలో, అంతర్జాతీయ మాజీ కబడ్డీ క్రీడాకారుడు జేరిపోతుల రంగయ్య గౌడ్, బహుజన వాది రవి , చిలుకోయలపాడు గ్రామా పెద్ద మనుషులు,గ్రామ మాజీ సర్పంచ్, భద్రయ్య, రాము, లింగరాజు, వెంకటేష్, ప్రసాద్ నాయక్ , పేరెంట్స్ కమిటీ చైర్మన్ దేవేందర్ నాయక్ , కంపల్లి గ్రామ యువ దళపతి అనిల్ గౌడ్,సీరోల్ మండల అధ్యక్షుడు కొండా రాము , రాజు, నరేష్, ప్రసాద్, శ్రీ పాల్, లింగన్న, నరేష్, వీరేష్, రమేష్, పండు, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు

## చలో వరంగల్

**● బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం: ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 8:** ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని అన్నారు. ఈ నెల 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాలను గోస పుచ్చుకున్నాడు మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని తెలిపారు రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు, రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలి అని ఆయన అన్నారు.

# రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం

**• ప్రజల అభ్యున్నతే నా లక్ష్యం: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ • ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్సీ బొడిగె శోభతో కలిసి కొడిమ్యాలలో రోడ్డు పనులను ప్రారంభించిన బండి సంజయ్ • రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాలలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి**

**కొడిమ్యాల,ఏప్రిల్8:** రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలంసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈరోజు కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి కేంద్ర మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతోపాటు కొడిమ్యాల మండల కేంద్రంలో 3 కోట్ల



50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. వీటిలో 23 లక్షల 50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే. అట్లాగే 2 కోట్ల 59 లక్షల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నిర్మించిన సీసీ రోడ్లను, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం, బొడిగె శోభతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే





అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తా"అని పేర్కొన్నారు.

# దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కంపాషినేట్ నియామకాల విజయవంతమైన ప్రతినిధిత్వం

**• యునైటెడ్ టీమ్ రాష్ట్రాధ్యక్షుల కృషికి ఫలితంగా ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్..**

**• సూపర్ న్యూమరరీ పద్ధతిపై 50కి పైగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీ...**

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 08:** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కంపాషినేట్ నియామకాల విజయవంతమైన ప్రతినిధిత్వం యునైటెడ్ టీమ్ రాష్ట్రాధ్యక్షుల కృషికి ఫలితంగా ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ మరియు నైట్ వాచ్‌మెన్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది, సూపర్ న్యూమరరీ పద్ధతిపై 50కి పైగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీతెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ ఉద్యోగుల సంఘం యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ రాష్ట్రాధ్యక్షులు మోహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్ నిరంతర కృషి



ఫలితంగా, కరీంనగర్ జిల్లా మరియు ఇతర జిల్లాలకు చెందిన నలుగురు మైనారిటీ యువతులు (రెండు మహిళలు సహా) మరియు 500కి పైగా కంపాషినేట్ నియామకాల ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయ్యింది. ఈ నియామకాలలో కామారెడ్డి నుంచి మోహమ్మద్ నాతిక్ అహ్మద్, కరీంనగర్ జిల్లా నుంచి అఫీఫా గజల్, పదపల్లి జిల్లా నుంచి మోహమ్మద్ షెహబాజ్ అలీ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన షగుఫ్తా ఆనం నియమితులయ్యారు. ఈ నలుగురు వ్యక్తులతో పాటు రాష్ట్ర స్థాయిలో వందలాది మంది నియామకాల ప్రక్రియ అనేక సంవత్సరాలుగా నిలిచిపోయి ఉండగా, ఇప్పుడు విజయవంతంగా పూర్తయింది. నియామకాల అనంతరం నియమితులైన ఉద్యోగులు యునైటెడ్ టీమ్ రాష్ట్రాధ్యక్షులు మోహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలి రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జీఓ నం.6 జారీ చేసి, ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ మరియు నైట్ వాచ్‌మెన్ 528 ఉద్యోగాలను జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసింది. అదనంగా, అదే జీఓ ద్వారా సూపర్ న్యూమరరీ పద్ధతిలో 58 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కూడా జరిగింది. ఈ నియామకాలన్నీ పంచాయతీరాజ్ శాఖలోని జిల్లా పరిషత్ మరియు మండల ప్రజాపరిషత్తు స్థాయిలో జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఈ చారిత్రాత్మక నిర్ణయంపై యునైటెడ్ టీమ్ రాష్ట్రాధ్యక్షులు మోహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ,రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అభయ హస్తం కాదు ప్రజల పాలిట భస్మాసుర హస్తం.

**• మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

**బయ్యారం, ఏప్రిల్ 8:** బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలోని ప్రజలను ఇందిరమ్మ మంజూరు పత్రాల పేరుతో బురిడీ కొట్టించి దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ధ్వజమెత్తారు. మంగళవారం నామాలపాడు గ్రామ పంచాయతీ నందు ఆదివాసి గూడెంలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కలిసి వారి సాధక బాధలను తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టు పేరిట ఇందిరమ్మ ఇళ్ల పేరుతో 2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున నామాలపాడు లోని 115 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించి, మూడు రోజుల తర్వాత సర్వే జరిపించి మరల ఇస్తామని మాయ మాటలు చెప్పి మంజూరు పత్రాలను వెనక్కి తీసుకొని కేవలం 15 మందికి మాత్రమే మంజూరు అయ్యాయని చెప్పి ఈనెల 10వ తారీఖున కేవలం ఇద్దరికీ మాత్రమే మంజూరయ్యాయి అంటూ త్వరలో శంకుస్థాపన చేస్తామంటూ హంగు ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను మొత్తం గ్రామస్తులను మోసగించారని ఇదెక్కడి వింత సంస్కృతి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పైలెట్ ప్రాజెక్టు అంటే ఏదైనా కొత్త పథకాన్ని ప్రారంభించినప్పుడు మొదట అక్కడ మంజూరైన వాటిని అన్నిటిని అందరికీ అందేలా చేసి ఇవ్వాలి కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో 115 మంది లబ్ధిదారులకు అసలు నివసించడానికి ఇల్లు లేకపోయినప్పటికీ మీకు ఇల్లు మంజూరయ్యాయి అని చెప్పి నమ్మబలికి వారికి మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత ఇల్లు మంజూరయ్యాయి అన్న సంతోషంలో చాలామంది లబ్ధిదారులు కొత్త ఇల్లు వస్తుందని ఆనందంలో ఉన్న ఇంటిని కూడా కూల్చి వేసుకొని బాత్రూంలలో పడుకోవడం అనేది దయనీయమైన పరిస్థితి అని ఇటువంటి కల్లబొల్లి మాటలు,గారడి మాటలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లితాయని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు..అంతేకాకుండా అన్ని అర్హతలు ఉండి అసలు



నివసించడానికి పక్కా గృహం కూడా లేకుండా పూరి గుడిసెలలో పెంకుటింట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రజాపాలన ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు.అంతేకాకుండా ఈ గ్రామపంచాయతీలో 86 మంది లబ్ధిదారుల రేషన్ కార్డు మంజూరుకు అర్హత ఉన్న కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందనీ ఇదేనా మీ ప్రభుత్వ పనితీరు అని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్న హస్తమని చెప్పుకొని నేడు బస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,బానోత్ మురళీ కృష్ణ,శరత్ బాబు,ఏనుగుల ఐలయ్య,వజ్జ భద్రయ్య,పొడుగు సుగుణ, బాణోత్ లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జర్పుల శ్రీను, నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, గణేష్, రాజేష్,వీరన్న,ఇర్ప మమత, జగన్,తెల్లం వెంకన్న,బండమీది సంపత్,తొట్టి అనిల్, రాజేష్, రామన్న, దేవోకి,నవీన్,మహేష్,వికాస్ రేఖన్న, వెంకట్రాంపురం సోషల్ మీడియా భూక్య రేవంత్, పందుల తరుణ్ పాల్గొన్నారు.





# వీరు డ్రైవర్లు కాదు... మరో రోబోలు?.

**• ప్రయాణికులకు మేలు చేసే ప్రగతి చక్రం డ్రైవర్లకు అదే జీవనాధారం • ఆర్ఎం ద్వారా అందుకున్నారు అరుదైన బిరుదు • అంతరిక్షంలోకి దూసుకెళు తున్న రాకెట్లలా... ప్రగతి చక్రాలతో దూసుకెళ్తున్నారు ఆ నలుగురు రోబోల్లా?.**

**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 8:** విశ్వా వసు నామ సంవత్సరం తొర్రూర్ డిపోకు కలిసొచ్చింది సరైన సమయం. తెలంగాణ రాష్ట్రంలోని డ్రైవర్లు అందుకున్నారు అరుదైన బిరుదును ఆర్ ఎం విజయభాను చేతుల మీదుగా, దగ్గరుండి కార్యక్రమాన్ని నడిపించారు తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో మేనేజర్ పద్మావతి. కనుల పండుగగా సాగిన ఈ కార్యక్రమాన్ని అన్ని డిపోల అధికారులు తిలకించారు సరైన సమయానికి. ప్రగతి రథచక్రం అంటే మామూలు కాదు, ప్రయాణికులను కనురెప్పల కాపాడుకుంటూ తీసుకెళ్తున్నారు ఆ డ్రైవర్లు అందుకే తెచ్చుకున్నారు రాష్ట్రంలో మంచి పేరును వీరు ప్రభుత్వ ఉద్యోగులు కారు, పల్లె వెలుగుల బస్సు సర్వీసుల డ్రైవర్లు వీరు. డిపోను లాభాల బాటలో నడిపిస్తామంటున్నారు వారు. వివరాలలోనికి వెళితే వరంగల్ రీజియన్ లో మంగళవారం వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను ఆధ్వర్యంలో ప్రగతి చక్రం త్రైమాసిక అవార్డులు 9 డిపోలలోని ఎక్కువ ఇన్సెంటుతీసుకున్న డ్రైవర్ కండక్టర్లను ఎంపిక చేశారు. వారికి బహుమతులను ప్రధానం చేశారు. అందులో భాగంగా వరంగల్ రీజినల్ లో గల టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో తొర్రూర్ నుండి ఇద్దరు కండక్టర్లు నలుగురు ప్రైవేటు అద్య బస్సుల డ్రైవర్లు ఎంపిక చేయటం జరిగింది. వీరికి వరంగల్ రీజినల్ మేనేజర్ విజయ భాను చేతుల మీదుగా తోరూర్ డిపో మేనేజర్ పద్మావతి సమక్షంలో బహుమతిని అందుకున్నారు. బహుమతిని అందుకున్న కండక్టర్లు, డ్రైవర్లు వరంగల్ ఆర్ఎం,డిఎంకు అభినందనలు తెలిపారు. తొర్రూరు డిపోలో విధులు నిర్వహిస్తున్న ప్రతి డ్రైవర్ కండక్టర్లు కూడా డిపో అభివృద్ధి చేసే విధంగా చూడాలని ప్రతి ఒక్కరు కూడా అవార్డులు అందుకోవాలని డీఎం కోరుతున్నారు. రాయపర్తి మండలంలోని సన్నూరు దేవాలయం పద్మావతి అమ్మవారి దీవెనలు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి కి అందజేస్తున్నారు. తోరూర్ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఎస్, టి,ఐ రజితకు మరో డిపోకు డిఎం కావాలని, ప్రస్తుతం ఉన్న డిఎం పద్మావతికి పదోన్నతి రావాలని మనము కోరుకుందాం. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత రెడ్డి, ఎం ఎఫ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత యాక్షన్ మైమరిపిస్తోందా..?

**- ప్రజలు,బీసీలు మాత్రం ఆసక్తి చూపడం లేదు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్...**



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 8:** రాష్ట్రంలో ఎప్పుడైనా ఏదైనా అంశం చర్చకు వస్తే చాలు అధికార పార్టీ దానిపై సానుకూలంగా స్పందించినట్లు ప్రకటించి, వెంటనే ఆపై యాక్షన్‌లోకి దిగుతోందనిపించేలా ప్రదర్శనలు ప్రారంభిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ విమర్శించారు. ప్రత్యేకించి కల్వకుంట్ల కవిత తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీలో మహాత్మాగాంధీ విగ్రహం పెడతారన్న వార్తల నేపథ్యంలో దీక్షలు చేసి, చివరికి అది కవిత వల్లే సాధ్యమైందని ప్రచారం చేసుకున్నారు. అదే తరహాలో కేంద్రంలో మహిళా సాధికారత బిల్లుపై కేంద్రం సానుకూలంగా స్పందించగానే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్షలు నిర్వహించారు. అనంతరం ఆ బిల్లు వచ్చినదే తన ప్రయత్నాల ఫలితమని చెబుతున్నారని అజీమ్ ఎద్దేవా చేశారు. ఇలాంటి ప్రతి అంశం వెనుక పథకం ఉందని ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహం అంశం అయినా సరే, బీసీ ఓటర్లకు పువ్వులు పెట్టేందుకు కార్యకర్తలను వినియోగిస్తూ, కవితను నమ్మాలని ఒత్తిడి తెస్తున్నారు. కానీ ఇప్పుడు ప్రజలు అంత సుల భంగా నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు, జాగృతి సంస్థ కోసం ఎన్నో ఏళ్లు కష్టపడ్డ బీసీ నేతలు కూడా ఇప్పుడు కవిత వెనక నిలబడేందుకు వెనుకంజ వేస్తున్నారని, ఒక్క ఇద్దరు మినహా ఎవరూ కనిపించకపోవడం గమనించదగ్గ విషయమన్నారు. ఇది కేవలం రాజకీయ నాటకమే అని ఆరోపించారు.

# ఆర్ ఎస్సెస్,,బీజేపీల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి

**వరంగల్, ఏప్రిల్ 8 :** అఖిల భారత నిరసన దినం పాటించండని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా వివిధ రంగాల ప్రజల మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తదితర డిమాండ్లతో నేడు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 70 మంది ప్రతినిధులతో ఏకశిలా పార్కు నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కు ర్యాలీ నిర్వ హించి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించటం జరిగింది. అనంతరం పది మంది బృందం హన్మకొండ జిల్లా ఊ కార్యాలయంలో డిఆర్ ఓ గారికి వినతి పత్రం సమర్పిం చటం జరిగింది.మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, నర్సం పేట డివిజన్ కార్యదర్శి, అడ్డూరి రాజు, కత్తుల కొమురయ్య ల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డం సదానందం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొనగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నర్సింహా రావు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిర్రాసూరి, మైదంపాణి, ఎం.డి హసన్,మాదాసి సూరయ్య, ప్రభాకర్, దారా లింగన్న, బి.బుచ్చన్న, జవహర్లాల్, మహిళలు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరంగల్ జిల్లా ఇంచార్జీ, కామ్రేడ్ గడ్డం సదానందం మాట్లాడుతూ :- కార్మిక వర్గంకు ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుదల, ట్రేడ్ యూనియన్ హక్కులను గ్యారంటీ చేయాలి. రైతులకు ఎంఎస్పీ , గిట్టు బాటు ధరలకు చట్టపరమైన హామినిచ్చి, రుణాలను రద్దు చేయాలి. వ్యవసాయ కార్మికులకు భూమిలేని పేద రైతులకు భూమిని, అదివాసీలకు, అటవీ హక్కుల చట్టం 2006 ను విధిగా అమలుచేయాలి. విద్యార్థులకు, సార్వత్రిక, ఉచిత, లౌకిక, శాస్త్రీయ విద్యను, వివక్షత, అణచివేతకు గురౌతున్న వర్గాలకు యువతకు సమాజంలో ఊపాది కల్పించాలి. క్రైస్తవులకు, ముఖ్యంగా ముస్లింలకు జీవన భద్రత, మహిళలకు భద్రత, సమానత్వంతో పాటు ఉపాది కల్పిం చాలి.రాష్ట్రాలకు సమాఖ్యతా,చిన్న, మధ్యతరహా వ్యాపారుల అభివృద్ధికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర కనీస సౌకర్యాలను ఎన్నికల వాగ్దానాలను అమలు జరుపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు .బిజేపి, వీహెచ్పీ, భజరంగ్ దళ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం. మహారాష్ట్ర ప్రజల సమస్యలు, రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక ఇబ్బందులు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆహార పదార్థాల ధరల పెరుగుదల మరియు అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి సంఘ పరివార్ ఔరంగజేబు సమాధిని కూల్చివేయాలని "బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు సమాధి వద్ద కరసేవ చేస్తారని నినాద మిచ్చింది. ఈ మత విద్వేష మరియు మత విభజన వ్యవ హారంను ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ ఆర్ఎస్ఎస్-బీజేపీలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ ఓట్లు దండుకొని లౌకిక భారత్ ను ధ్వంసం చేస్తోంది. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్-బీజేపీ భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో ఒక



చోట, మసీదు కింద మందిర్ ఉందని మరి కొన్నిచోట్ల, హోలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండాను అమలు చేస్తోంది. ఈ హేయమైన మరియు ప్రమాదకరమైన మత రాజకీయ సంస్థలకు ప్రజల, ముఖ్యంగా శ్రమించే ప్రజల కనీస తక్షణ సమస్యలను పరిష్కారం చేయగల సమర్థత లేదు. అందు వల్లనే మోడీ పాలన పూర్తిగా మత ధృవీకరణతో పాటు, అన్ని వర్గాల ప్రజలపై, ముఖ్యంగా కార్మికవర్గం మరియు రైతులపై క్రమబద్ధంగా దాడి చేస్తోంది. సెప్టెంబర్ 2020లో, మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు కార్మిక చట్టాలకు కుదించి. అవి కనీస వేతనాలను, సకాలంలో వేతనాల చెల్లింపును సార్వత్రికం చేస్తాయి. కార్మికుల వృత్తి భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయి, మరియు ఈ సంస్కరణలు మెరుగైన పని వాతావరణానికి దోహదం చేస్తాయని మోడీ అన్నారు. కానీ ఆ 4 కార్మిక కోడ్లను తరచి చూస్తే వాటిల్లో నరేంద్ర మోడీ జూటా మాటలు తప్ప మరేమీ లేదు. ప్రతి భారతీయుడికి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు జమ హామీ గాలిలో కలిసి పోయిందనేది విదితం. ప్రస్తుత కార్మిక చట్టాలలో మార్పులకు నిజమైన కారణం నరేంద్ర మోడీ ప్రకటన నుండి స్పష్టంగా గ్రహించవచ్చు: "ఈ కార్మిక సంస్కరణలు వ్యాపార సౌలభ్యాన్ని అందిస్తాయి, ఆర్థిక వృద్ధి వేగాన్ని వేగవంతం చేస్తాయి (సెప్టెంబర్ 2020), కార్మిక చట్టాలలో సంస్కరణ, కార్పొరేట్ల ప్రయోజనం కోసం, కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. కార్మికవర్గం ఎంతోకాలం ఎంతో కష్టపడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ హక్కులను ఈ నాలుగు కార్మిక కోడ్లు ధ్వంసం చేస్తున్నాయి, యూనియన్లను ఏర్పాటు చేయడం,కార్మికుల హక్కులు,వేతనం, బోనస్, పని పరిస్థితుల అంశాలపై, వారి చట్టబద్ధమైన, న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాన్ని కష్టతరం చేస్తున్నది. ఈ 4 కార్మిక కోడ్లు, 'సంస్కరణ'మరింత కఠినమైన, భరించలేని పని పరిస్థితులను సృష్టించి,పని గంటలను పెంచుతున్నాయి. ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వారానికి 70 గంటల పనిని సూచించారు. ఎల్ ,టీ చైర్మన్ సుబ్రమణియన్ వారంలో 90 గంటల మించిన పని మంచిదని ప్రతిపాదించారు. ఇవి విడి విడి వ్యక్తుల అభిప్రాయాలు కాదు, కార్మిక కోడ్ల సారాంశమే.. ఇది, వారి వ్యాపార సౌలభ్యంలో భాగమేనని కార్మికులు అర్ధం చేసుకోవాలి. "వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ చట్రం" బిల్లు.తో మోడీ చేస్తున్న అన్ని ప్రయత్నాలు భారత వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడానికే.



ఈ బిల్లు 2020 నాటి మూడు వ్యవసాయ చట్టాలకు కార్బన్ కాపీ, ఈ బిల్లులో, వ్యవసాయం నష్టాన్ని తగ్గించే సాధనంగా కాంట్రాక్ట్ వ్యవసాయం గురించి మోడీ పాలన మాట్లాడింది. మన దేశంలోని రైతులు తమ 69 వారాల సుదీర్ఘ చారిత్రక మరియు ప్రజాస్వామ్య పోరాటం ద్వారా "కాంట్రాక్ట్ వ్యవసాయం"ను పూర్తిగా తిరస్కరించారు. మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయవలసి వచ్చింది, కానీ, తిరస్కరించబడిన కాంట్రాక్ట్ వ్యవసాయ ఆలోచనను తిరిగి ప్రవేశపెట్టడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఈ కొత్త బిల్లులో, 23 వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర గురించి ఒక్క ప్రస్తావన కూడా లేదు. ప్రధాని మోడీ "ఎం.ఎస్.పి.. థా. హై టెర్ రహేగా" అని చెబుతూనే ఉన్నారు. అయితే, "వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన చట్రం"లో ఇది ఎందుకు సంపూర్ణంగా లేదు? వాస్తవానికి, ఈ విధాన చట్రం ప్రధాన మార్కెట్ యార్డులు, రాష్ట్ర మార్కెట్ యార్డులు, గ్రామీణ హబ్లను పూర్తిగా రద్దు చేయడానికి, వ్యవసాయం లోని ప్రతి విభాగంలో విదేశీ, దేశీయ కార్పొరేట్ చొరబాటుకు తలుపులు బార్ల తెరవడానికి మాత్రమే. వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర (సీ2౦50)పై స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలును వ్యతిరేకించేవారు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ల పోటీని బలహీనపరుస్తుందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం 23 వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించిన ఎంఎస్పీని అమలు చేయడానికి రూ?26,496 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది కేంద్ర బడ్జెట్లో 0.5 శాతం మాత్రమే. ఇది ఏ మాత్రం సరిపోరు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలుకు రూ? 1 లక్షా 19 వేల కోట్లు అవసరమని కొంతమంది చెబుతున్నారు. వాస్తవానికి సంపూర్ణంగా అమలు చేయడానికి దేశ బడ్జెట్లో 4.2 శాతం, జీడీపీలో 0.6 శాతం, అంటే సుమారు 2 లక్షల కోట్లు అవసరమవుతుంది. 50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో ఎం.ఎస్.పి. యొక్క ఆర్థిక భారం అలవి కానిదేమి కాదు. ఖచ్చితంగా అందుబాటులో ఉన్న పరిమాణమని స్పష్టంగా తెలుస్తుంది. కానీ, నిజమైన అడ్డంకి ఏమిటంటే, అది వర్గ ఆసక్తి, పాలక వర్గం ఆసక్తి, మోడీ పాలనలో గత పదేళ్లలో కొంతమంది ఎంపిక చేసిన కార్పొరేట్ల 16 లక్షల 35 వేల కోట్ల బకాయిలను బ్యాంకులు మాఫీ చేశాయి. కానీ కోట్లాది మంది అన్నదాతల పంటలకు కనీస మద్దతు ధర చెల్లింపు కోసం 26 వేల కోట్లు కేటాయిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుఏర్పడుతుందని సర్కార్ మేధావులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మోడీ పాలన సర్వవ్యాప్త దాడి, కార్మికవర్గం మరియు రైతులకే పరిమితం కాలేదు, విద్యపై కూడా ఉంది, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎటువంటి చర్చలేకుండా (విద్య, రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఉంది), విద్యారంగం ఫలితాల భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు లేకుండా మరియు పార్లమెంటులో కూడా సమగ్రచర్చ లేకుండా, కొత్త విద్యావిధానం-2020ని ప్రవేశపెట్టింది. దాని సారాంశం మతతత్వం, ప్రైవేటీకరణ మరియు కేంద్రీకరణ. సామాజిక న్యాయానికి కూడా వ్యతిరేకం, మెజారిటీ ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్ విధానం లేదు. అది "హిందూత్వ రాష్ట్రాన్ని"నిర్మించడమే ఏకైక లక్ష్యంతో రూపొందించబడింది. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్-బీజేపీ దాడి కార్మికవర్గం, రైతులు మరియు విద్యార్థుల మీదే కాదు, "భారతదేశ అస్తిత్వం" పైనే (on the very Idea of India) దాడి చేస్తున్నది. ఈ ఫాసిస్టు శక్తులు బహుళత్వ సమాఖ్యవాదంపై కేంద్రీకృతమై ఉంది. ఈ దాడి యొక్క వ్యూహాలలో ఒకటి, హిందీ మాట్లాడని రాష్ట్రాలపై త్రిభాషా సూత్రం పేరుతో హిందీని విధించడం, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీయేతర ప్రభుత్వాలపై ఆర్థిక దాడి చేయడం. మరొక వ్యూహం ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాల నుండి పార్లమెంటరీ సీట్ల సంఖ్యను తగ్గించడానికి ప్రమాదకరమైన ప్రయత్నం జరుగుతోంది. ఆర్ఎస్ఎస్-బీజేపీ వారి 'గురూజీ' ఎం. ఎస్. గోల్వాల్కర్' బంచ్ ఆఫ్ తాట్స్ లో వ్రాతలను,బోధనలను అమలు చేయడానికి సన్నాహాలు వేగంగా సాగిస్తున్నారు. "మన దేశ రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణ సంబంధించిన అన్ని చర్యలను పాతిపెట్టి, 'ఒకే దేశం, ఒకే రాష్ట్రం, ఒకే శాసన సభ. ఒకే కార్యనిర్వాహక సంస్థ' అని ప్రక టిస్తున్నారు, ఇవి ప్రాంతీయ, మత, భాషాపరమైన లేదా ఇతర రకాల అస్తిత్వాలు మన సమగ్ర సామరస్యాన్ని దెబ్బతీస్తాయి, నాలుగు లేబర్ కోడ్లకు, కొత్త వ్యవసాయ మార్కెటింగ్ బిల్లుకు, కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా, బహుళత్వ సమాఖ్యవాదం, లౌకికవాదం, ప్రజాస్వామ్య రక్షణ కోసు సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఏప్రిల్ 8, 2025న "అఖిల భారత నిరసన దినం"గా పాటించాలని పిలుపునిచ్చింది. ఈ పోరాటం నవ్య-ఉదారవాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటంతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. ఆర్ఎస్ఎస్-బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం అనేది సైద్ధాంతిక, రాజకీయ, సాంస్కృతిక మరియు ఆర్థిక రంగల్లో నిరంతరాయంగా సాగాల్సిన పోరాటం దానికై సమగ్ర ప్రత్యామ్నాయ కార్యక్రమంతో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్- బీజేపీ వ్యతిరేక శక్తులన్నింటినీ సమీకరణ చేయడం అత్యంత అవసరమని మాస్ లైన్ అభిప్రాయపడుతున్నది. మతతత్వ-కార్పొరేట్ ల దోపిడిని ప్రతిఘటించి, ఓడించడానికి ,హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే దోపిడీ,అణచివేతలకు గురవుతున్న అన్నివర్గాల ప్రజానీకం దేశవ్యాప్తంగా మిలిటెంట్ ఉద్యమంలో బహిరంగంగా, శక్తివంతంగా వీధుల్లోకి రావాల్సిందిగా సీపీఐ (యం.యల్.) మాస్ లైన్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదని తెలిపారు .

## సంచార ముస్లింలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వం

**- ప్రత్యేక దృష్టి పెట్టిన సిఎం, చైర్మన్‌కు కృతజ్ఞతలు - చైర్మన్ ఒబెదుల్లా గారిని కలిసి ఘనంగా సన్మానించిన సంచార ముస్లింలు**

**గంగాధర, ఏప్రిల్ 8:** మొదటి విడతలో 5000 మందికి ప్రత్యామ్నాయ ఉపాధి.తెలంగాణ లో అన్ని వర్గాల కంటే అత్యంత వెనకబాటు లో ఉన్న సంచార ముస్లిం లు మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందకపోవడం ఏ రంగంలో కూడా ఎలాంటి ప్రాతినిధ్యం లేని సంచార ముస్లిం లు విద్య, ఉపాదిలో వెనకబడటం వంశపర్యంగా వస్తున్న వృత్తులు అంతరించడం లేదా నేడు చేసే పరిస్థితులు లేకపోవడం ప్రధాన కారణం గా మారుతాయి ఇలాంటి దుర్భర జీవితాలలో ప్రభుత్వాలు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని గత కొన్ని ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది గతంలో రేవంత్ రెడ్డి గారు కూడా సంచార ముస్లిం తెగల ప్రాంతాల్లో పర్యటించి సంచార ముస్లిం ల సమస్యలు తెలుసుకున్నారు, ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ గారిని తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సంచార ముస్లింలకు మరో 5000 వేల యూనిట్లు మంజూరు చేయాలని కోరడమైనది సానుకూలంగా స్పందించిన చైర్మన్ అర్హులైన సంచార ముస్లింలందరికీ ఆదుకుంటాం అని అన్నారురాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన బడ్జెట్ నేటి పరిస్థితుల్లో ఏమాత్రం సరిపోదని స్వయం ఉపాధికి పెట్టుబడి అధికంగా ఉన్నందున 100కోట్లు బడ్జెట్ కేటాయింస్తే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ తో పాటు వివిధ సంఘాల నాయకులు చైర్మన్ ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ స్థాపకులు , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ కోశాధికారి ఎండి షాదుల్లసలహాదారులు ఎండి ముజాహిద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్ గారడి పొలిటికల్ ప్రెసిడెంట్ హామీదుద్దీన్ యూత్ ప్రెసిడెంట్ ఫరూక్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం ఫకీర్ సంఘం అధ్యక్షుడు సలీం సెక్రటరీ మసూద్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫరీద్ తుర్కసా సంఘం అధ్యక్షుడు ఇమామ్ పాషా యునైటెడ్ ముస్లిం ప్రెసిడెంట్ ముజాహిద్ పస్మాండ అధ్యక్షుడు అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.





## గులాబీ పండగను విజయవంతం చేయండి: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**గార్ల, ఏప్రిల్ 8:** భారత రాష్ట్ర సమితి ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తయి 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈనెల 27వ, తేదీన వరంగల్ జిల్లా ఎలుకతుర్తి నందు నిర్వహించబోయే భారత రాష్ట్ర సమితి 25వ, రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని గార్ల మండలం నందు గార్ల మండల పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ విజయోత్సవ సన్నాహక సమావేశానికి ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హాజరై గార్ల మండల పార్టీ ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు, మాజీ సర్పంచులకు, ఉప సర్పంచులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా హరి ప్రియ మరియు గార్ల మండల పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ మరియు మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ...రజతోత్సవ సభకు బయలుదేరే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండాను ఎగురవేసిన తర్వాత ప్రయాణానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సభకు తరలివచ్చే పార్టీ కార్యకర్తలకు,నాయకులకు, కెసిఆర్ అభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాట్లు చేసుకోవాలని గార్ల మండల పార్టీ కి సూచించారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రజలు పడుతున్న బాధలు కష్ట, నష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల్లో రోజురోజుకీ పెరిగిపోతున్న ప్రభుత్వ వ్యతిరేకతను గురించి ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన ప్రతి నిమిషం పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర స్వప్రయోజనాల కోసం ఆవిర్భవించిన గులాబీ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై స్వచ్ఛందంగా కదిలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల మాజీ ఎంపీటీసీ రమేష్, మేజర్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు గణేశ్., బిక్షం,షాపీ, మీగడ శ్రీను,గంగావత్ అశోక్ , తలూరి శ్రీను, ప్రభాకర్, ఉమేష్, సోషల్ మీడియా పాషా,ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతలో స్థైర్యం లేకపోవడమే, ఆత్మహత్యలకు కారణం...

**- విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్**



**కరీంనగర్,ఏప్రిల్8:** సమాజంలో రోజు రోజుకీ యువతి యువకుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి, వీటికి కారణాలు మానసిక ఒత్తిడి, విద్యార్థి దశలోనే, విద్యా సంస్థల్లో వీరికి మానసిక స్థైర్యం నింపే తరగతులు జరగక పోవడమే ఈ అనర్థాలకు కారణం, ఈ రోజుల్లో విద్యాసంస్థలని చూస్తుంటే, కేవలం వ్యాపారంలా కనిపిస్తున్నాయి . అస్తమానం విద్యార్థులకి చదువు పేరిట ఒత్తిడి తెస్తూ, కేవలం మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ మరియు జువాలజీ సబ్జెక్టుల పైన ఎక్కువ ప్రాముఖ్యతనివ్వడం, జీవితం నీతి నిజాయితీ, మానవత్వం లాంటి విషయాలు బోధించే ఆంగ్ల, సంస్కృత అధ్యాపకులకి తరగతి గదిలో ఎక్కువ అవకాశాలు దొరక పోవడం, దానివల్ల విద్యార్థులకు జీవిత విలువ తెలియకపోవడం ఒక కారణమైతే, పాఠశాలల్లో కూడా విద్యార్థులకు, పెద్దలపట్ల మర్యాద, అనుకువ నేర్పించకపోవడం,దీనికి తోడు తల్లిదండ్రుల అతిగారబం, వారు చూపించే ప్రేమ వారికే శాపంగా మారుతున్నాయి, కేవలం చదువుపైనే, ఇటు తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు విద్యార్థులపై, గుర్తు చేయడం వల్ల, సమాజం జీవితం విలువ తెలుసుకోలేని విద్యార్థులు, చిన్న చిన్న సమస్యలకే భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, విద్యార్థి దశలో చదువుకు భయపడి, యవ్వన దశలో ఉద్యోగంలో ఒత్తిడి, వివాహం తరువాత, సమస్యల ఒత్తిడి, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు కనిపిస్తాయి, వీటి వల్లే యువత జీవితాలు కోల్పోతున్నారు, వీరి సమస్యలకు అందరూ కారణమే, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, పిల్లలకి చిన్న వయసు నుండే మానసిక స్థైర్యం ఇంట్లో తల్లిదండ్రులు, విద్యాసంస్థల్లో గురువులు నేర్పించినప్పుడే, సమస్యలని ఎదుర్కొనగలరు, తల్లిదండ్రులకు కావాల్సింది డాక్టర్లు ఇంజనీర్లు కాదు, ఒక సద్గుణవంతుడు, ఇప్పటికైనా సమాజం ఆలోచించాలి, తల్లిదండ్రు లు గురువులు కూడా ఆలోచించి, చిన్నారుల భవిష్యత్తులో, ఆది నుంచే సక్రమమైన మార్గంలో నడిపించేలా చూడాలి.



## వంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్**

**చిట్యాల, ఏప్రిల్ 8 :** చిట్యాల మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అరటి తోట ,బొప్పాయి పంటలు నష్టపోయి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగిందని బిజెపి చిట్యాల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు రైతుల క్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఫసల్ బీమా యోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని దీనిద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని భావించి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు గత ప్రభుత్వం ఏ విధంగా రైతులను మోసం చేసిందో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చేయాలని లేదంటే రైతులు నష్టపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడు తుంది అదేవిధంగా ఇప్పుడు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 5 లక్షల రూ.లు పంట నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. కేంసారపు ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం..

**రామగుండం:ఏప్రిల్ 8 :** శనివారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వం లో 32 వ డివిజన్ లో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లో భాగంగా రేషన్ కార్డ్ దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ మొదటి నుండి కూడా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు అందుతున్నాయని, అనేక ప్రజా ప్రయోజన పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్ పార్టీ) పై కొందరు నాయకులు చేస్తున్న విమర్శలపై ధ్వజం ఎత్తారు. గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యాన్ని ఇవ్వలేకపోయారని అడిగారు!పేద ప్రజల సంక్షేమం కోసం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ గురించి నివేదిక ఇచ్చిన విషయం వాస్తవం కాదా! అని ప్రశ్నించాడు. ఇక నైనా ప్రజా ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, తీపారపు శ్రీనివాస, ముస్తఫా, నాయిని ఓదెలు, శ్యామ్, మహేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ బిజెపి...

- **నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి...**
- **సబ్ కా సాత్,సబ్ కా విశ్వాస్ సిద్ధాంతమే బిజెపిని నడిపిస్తుంది..**
- **బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**





**మానకొండూర్,ఏప్రిల్8:** ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగి, వరల్డ్ లార్జెస్ట్ పార్టీ గా బిజెపి నేడు అవతరించిందని, నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవ అభయాన్ ప్రోగ్రాం లను పురస్కరించుకొని మంగళవారం రోజున మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో బిజెపి క్రియాశీలక సభ్యులతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం, త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ, దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు.దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలనలో బుజ్జగింపు విధానాలే నడిచాయని, కొందరికి మాత్రమే ఇవ్వటం, మిగిలినవారికి నిరాకరించడం అనే విధంగా పాలన నడిచిందన్నారు. 2014 తర్వాత ఈ పద్ధతి మారిందని , బుజ్జగింపు విధానాల మీద కాకుండా అందరి సంతృప్తి లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన దిగ్విజయంగా మూడో టర్మ్ కొనసాగుతుందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ (అందరితో కలిసి అందరి అభివృద్ధి కోసం ) సిద్ధాంతంగా బిజెపి ప్రభుత్వాన్ని నడిపిస్తుందని తెలిపారు. పేదలు మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం బిజెపి సర్కారు పనిచేస్తుందన్నారు. చిట్ట చివరి పేదవారికి పథకాలను చేరువ చేయడం పైనే ప్రభుత్వం దృష్టి పెట్టి, ప్రతి స్థాయిలో సబ్కా సాత్ , సబ్కా వికాస్ విధానాన్ని అమలు చేసి, దేశంలో దాదాపు 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రజలందరికీ బిజెపిపై దృఢమైన విశ్వాసం నమ్మకం ఉందన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన,పారదర్శక పాలన కొనసాగిస్తూ,అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు, భాగస్వామ్య ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారీ, బిజెపి మానకొండూరు మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, రాపాక ప్రవీణ్, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, నాయకులు మియాపురం లక్షణాచారి, పూదరి రమణ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్,గాడిచర్ల భూమయ్య, మార్కొండ రమేష్ పటేల్,మార్కు సుమతి పాల్గొన్నారు.

# అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం

- **హామీ ఇచ్చిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు రెవెన్యూ డివిజన్ అధికారి**
- **ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి సీతక్క**
- **నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందేలా చూస్తాం**
- **తడిసిన దాన్యమును కూడా ఒక గింజ పోకుండా కొనుగోలు చేస్తాము**
- **సుడిగాలి భీభత్సం వలన కూలిపోయిన ఇండ్ల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది**







**ములుగు జిల్లా, ఏప్రిల్ 08 :** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల రంగాపూర్ రాఘవపట్నం కోటగడ్డ మరియు పసర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిన్న వచ్చిన అకాల సుడిగాలుల బీభత్సానికి అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన వరి మామిడి పంటలను మరియు గాలి బీభత్సానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పుల పరిశీలన కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి అకస్మాత్తుగా వచ్చిన సుడిగాలి వలన ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా అయిందని అలాగే మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపోయి రైతులు చాలా నష్టపోయారని అకాల వడగండ్ల వర్షం వలన కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయిందని నష్టపోయిన ప్రతి రైతుకు అలాగే ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తాం అని ఇప్పటికే అధికారులకు మంత్రి సీతక్క జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ నిన్న అకస్మాత్తుగా పెద్ద ఎత్తున వచ్చిన సుడిగాలి వలన అకాల వడగండ్ల వర్షం వలన మామిడి మరియు వరి పంటల నష్టం వాటిల్లిందని నష్టం జరిగిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్ తో పాటు స్థానిక అధికారులతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి కూలిపోయిన ఇండ్ల కుటుంబాలను కలిసి అందరికీ అండగా నిలబడ్డారు నిన్న కురిసిన వర్షం వలన సుడిగాలి భీభత్సం వలన జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి త్వరగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు అలాగే నిన్న ఉవ్వెత్తున వీచిన గాలుల వలన ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా పోయిన వారికి ఇండ్లు ఇప్పిస్తాం అని ఇండ్ల మరమ్మత్తుల కొరకు నష్టపరిహారం అందిస్తాం అని అన్నారు స్థానిక అధికారులు మండలంలోని ప్రతి గ్రామంలో సర్వే చేసి ఇల్లు కూలిపోయిన వారందరి జాబితా సిద్ధం చేసి వెంటనే వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు అలాగే ఇప్పటికే 170 ఎకరాల మామిడి తోట 6000 ఎకరాల వరి పంట నష్టం వాటిల్లిందని అంచనా అని వెంటనే వ్యవసాయ అధికారులు ఎంత మేరకు పంట నష్టం వచ్చిందో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు అలాగే వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇండ్లు కూలిపోయిన వారికి కూడా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు నష్టపోయిన ప్రతి రైతు పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు బ్యాంకు బుక్ జిరాక్స్ కాపీలు వ్యవసాయ అధికారులకు ఇస్తే మీకు తక్షణ పంట సహాయం అందిస్తామని అన్నారు అలాగే ఇండ్లు కూలిపోయిన వారు కూడా కూలిపోయిన ఇండ్ల ఫోటో ఆధార్ కార్డు ఫోటోలు స్థానిక అధికారులకు అందజేయాలని ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందిస్తాం అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అలాగే తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు మరియు రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# నాపై చేస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్న.

- **గులాం గిరికి సిద్ధమా..?**
- **పత్రికా విలువలకు తిలోదాకలు ఇస్తూ ఒక వ్యక్తి నిజాయితీని, ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కథనాలు ప్రచురించడం సరైంది కాదు**
- **ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడినట్లు నిరూపించిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..**
- **ఫారెస్ట్ భూములను కాపాడుతా.... పట్టా భూములు కలిగిన రైతులకు న్యాయం చేస్తా..**
- **దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హాబ్‌గా అభివృద్ధి చేస్తా..**

**హనుమకొండ, ఏప్రిల్ 8:** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నాపై చేస్తున్న భూ కబ్జా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని, నా పై చేసే ఆరోపణలు సాక్ష్యాదారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తానని, నిరూపించ లేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. మీలో నిజంగా తెలంగాణ పౌరుషం ఉంటే, మీ ఒంట్లో చీము, నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. గత మూడు, నాలుగు రోజులుగా గులాబీ దిన పత్రికలో, టీవీ ఛానల్ లో వచ్చిన వార్త కథనాలు, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అటవీ భూముల ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మసాగర్ మండలం దేవునూర్, ముప్పారం, నారాయణగి గ్రామాలకు చెందిన రైతులు నన్ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టా భూములను అటవీ శాఖ ఆక్రమణపై రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ని కలిసి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలతో జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్ధారించి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ వారు జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వే రిపోర్ట్ లో 23మంది రైతులకు సంబందించిన 43.38 ఎకరాల భూమి పట్టా భూమి ఉంది అని తేలింది. అటవీ శాఖ డ్రాఫ్ట్ లో లేని ఈ భూమి పట్టా భూమి అని నిర్ధారించారు. ఈ 23మంది రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ బుక్ లు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి ద్వారా జారీ చేసిన పట్టా పాస్ బుక్ లు కూడా ఇచ్చారని, 2017 నుండి ఈ 23 మంది రైతులకు రైతు బందు ద్వారా ఆర్థిక సహాయం కూడా అందుతున్నట్లు వెల్లడించారు. అటవీ శాఖ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రపోజల్ ప్రకారం 3 వేల 750 ఎకరాలు ఉండాల్సిన అటవీ భూమికి జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 3 వేల 955 ఎకరాలు అటవీ శాఖ అధీనంలో ఉంది. దీనిని బట్టి రైతుల పట్టా భూము లను కూడా అటవీ శాఖ తమ అధినంలో పెట్టుకొని ఇవి కూడా అటవీ భూములే అని బుకాయిస్తోంది. రైతులు వారి పట్టా భూము లలో పంటలు వేసుకుంటే పంటలకు నష్టం కలిగించడమే కాకుం డా హద్దులను చేరిపేస్తున్నారని, పట్టాదారులైన రైతుల పైన కేసులు పెడుతున్నట్లు తెలిపారు. న్యాయ పరంగా, చట్ట పరంగా హక్కులు కలిగిన రైతుల పక్షాన నేను మాట్లాడుతున్నాని, వాళ్ళ ప్రతినిధిగా రైతులకు న్యాయం చేయాలన్నదే నా ప్రయత్నమని తెలిపారు. 30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఒక గుంట భూమి కూడా కబ్జాకు పాల్పడలేదని ఈ రోజు వరకు కూడా ఒక ఆరోపణ లేదు, ఒక పోలిస్ కేసు లేదని స్పష్టం చేశారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని వారు నాపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని సబ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య ఇద్దరు అక్కడికి వెళ్లి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి మీడియా ముందే వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన నేను సహకరించడానికి సిద్దంగా ఉన్నానని పేర్కొన్నారు. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన నా ఎమ్మెల్యే పదవికి రాజీ నామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్తానని స్పష్టం చేశారు. పట్టాదా రులైన రైతులకు న్యాయం చేయడంతో పాటు అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందని అన్నారు. అటవీ భూములను పరిరక్షించడానికి దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హాబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే కూడా ఆధ్వర్యంలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయా లని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. పట్టా భూములు కలిగిన రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవడతో పాటు అటవీ భూమిని కాపాడుతనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్- రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**హనుమకొండ, ఏప్రిల్ 8 :** రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 7, 9 , 10 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో రాగన్నదర్వాజ నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి, దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజేపి పార్టీ అని, ప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తోంది. అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోంది" అని ఆయన అన్నారు. .భారత దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కుంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని




పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా సాగిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్చను ప్రజాస్వామ్య స్పూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారు. దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కోల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతు మరియు రాజ్యాంగం లౌకికవాదం పై బిజేపి దాడి చేస్తోంది..డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్య%శీ%గాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్, జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్. చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పన కిషన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహాన్, నాగరాజు, పులి రాజు, అలువల కార్తీక్, బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, మహమ్మద్ జాఫర్, ఎస్. కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్, మహమ్మద్ నసీర్, హరిసింగ్, బొమ్మతి విక్రం, గుంటి స్వప్న, డి. ప్రణయ్ దీప్, నాగ సోమేశ్వర్, మహమ్మద్ ఖుర్షీద్ , మహమ్మద్ యాకుబ్, బి. రామకృష్ణ, వినయ్, మాడిశెట్టి సతీష్, మంద రాకేశ్, పల్లం రమేష్ , రావుల మధు, ఎల్లయ్య, జావీద్, ఆజాద్ సింగ్, అయేషా నస్రీన్, తదితరులు పాల్గొన్నారు




## వాల్ రైటింగ్ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల ఏప్రిల్ 8 :** కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుం ట్ల సంజయ్ వినూత్నంగా చేశారు ఈ నెల 27న వరంగల్ లో నిర్వ హించనున్న బీఆర్ఎస్ పార్టీ రాష్టో త్సవ సభను విజయవంతం చే యాలని ఎమ్మెల్యే సంజయ్ గోడ పై వాల్ రైటింగ్ రాశారు.పార్టీ ఆవిర్భా వ సభదినోత్సవం వేడుకలను పు రస్కరించుకొని పార్టీ అభిమాను లు,నాయకులు విజయవంతం చేయడానికి కృషి చేయాలని కాగా ఎమ్మెల్యే గోడ పై వాల్ రైటింగ్ చే యడం స్థానికంగా అందరిలో ఆసక్తి రేకెత్తించింది.ఇంకా ఇతర విద్యార్థి, యువజన సంఘాలకు చెందిన నా యకులు విద్యార్థి దశలో తాము రాసిన గోడ రాతలను గుర్తుచేసు కొని ఆనందంలో మునిగి తేలారు.

# తనదైన ముద్ర వేసి కానరానీ లోకంకి ఎగసి...

**• ఇతరుల కోసం చేసేది ఇలలో పది కాలాలు పదిలంగా ఉంటుంది • మాజీ విలేకరి యాకూబ్ మియా సంస్మరణ సభ**

**గార్ల, ఏప్రిల్ 8:** ఇతరుల కోసం చేసే సత్కార్యాలు పది కాలాల పాటు ఇలలో ఉంటాయని టి.వి.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రం దంపకం బజార్ బి.ఆర్. ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నివాసంలో బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఆంధ్రజ్యోతి మాజీ విలేఖరి యాకూబ్ మియా సంస్మరణ సభలో అఖిలపక్ష నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని ప్రసంగించారు.తొలుత యాకూబ్ మియా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు



లు అర్పించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సమస్యల సాధనకు కృషి చేశారని,యాకూబ్ కవిగా తాడిత, పీడిత వర్గాల పక్షాన సంధించి కవిత్వాలు రాసే వారిని,జనాలకు సంబంధించిన అవసరాల జన హృదయాల్లో తనదైన ముద్రవేశారని వక్తలు ఆయన సేవలను కొనియాడారు. యాకూబ్ మియా మిత్రులు సైదులు, శంకర్, ప్రసాద్, శ్రీనివాస్, సోమయ్య తదితర మిత్రులందరు సేకరించిన రూ. 25 వేలు కుటుంబ సభ్యులకు సంస్కరణ సభలో అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో యాకూబ్ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయించడానికి మిత్రపక్షాల సహకారంతో తనవంతుగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకటరెడ్డి వెల్లడించారు.విద్యావంతులు వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ, ప్రజా సంఘాల నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతి,సక్రు,గంగావతి లక్ష్మణ్, గిన్నారపు మురళి తారక రామారావు, బిక్షమయ్య, లింగయ్య కొనకంచి రామకృష్ణ, శుకూర్, సైదులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ ఆయన సేవల ను కొనియాడారు.గార్ల, బయ్యారం మీడియా రంగంలో పనిచే స్తున్న విలేకరులు, శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం..



**రామగుండం:ఏప్రిల్ 8 :** శనివారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వం లో 32 వ డివిజన్ లో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లో భాగంగా రేషన్ కార్డ్ దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ మొదటి నుండి కూడా పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు అందుతున్నాయని, అనేక ప్రజా ప్రయోజన పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్ పార్టీ) పై కొందరు నాయకులు చేస్తున్న విమర్శలపై ధ్వజం ఎత్తారు. గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యాన్ని ఇవ్వలేకపోయారని అడిగారు!పేద ప్రజల సంక్షేమం కోసం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ గురించి నివేదిక ఇచ్చిన విషయం వాస్తవం కాదా! అని ప్రశ్నించాడు. ఇక నైనా ప్రజా ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, తీపారపు శ్రీనివాస, ముస్తఫా, నాయిని ఓదెలు, శ్యామ్, మహేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతలను ఇంటికి ఆహ్వానించి భోజనం పెట్టిన సన్న బియ్యం లబ్ధిదారులు

**హనుమకొండ, ఏప్రిల్ 8:** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 35 డివిజన్ లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారురాలు ఫాతిమా సంతోషంతో తన ఇంటికి స్థానిక కాంగ్రెస్ నాయకులను పిలిచి సన్న బియ్యంతో భోజనం వడ్డించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పథకం పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషాన్ని చేకూర్చింది. రాష్ట్రవ్యాప్తంగా పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కొండా దంపతుల ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందడంతో నియోజకవర్గంలో ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఫాతిమా తో పాటు అక్కడున్నటు వంటి స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు మాకు ఏ ఒక్క పథకం కూడా సరిగా అమలు కాలేదు. మాకు ఏ ఒక్క లబ్ది కూడా చెందలేదు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది నర కాలంలో మాకు ఉచిత కరెంటు 500 రూపాయలకు గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం, ఇప్పుడు వాటితో పాటు సన్న బియ్యం కూడా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమశిట్టి ప్రవీణ్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి తానిపర్తి గోపాల్ రావు

**గోదావరిఖని:ఏప్రిల్ 8 :** రామగుండం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్ రావు మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో సీని యర్ నాయకుడిగా, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు అత్య ంత సన్నిహితుడిగా ఉంటూ వస్తున్న గోపాలరావు.. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు సుపరిచి తుడుగా... అందరిని నవ్వుతూ ఆప్యాయంగా పలకరించే పేరు ఉన్న గోపాల్ రావు ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగారు. అప్పటి నుంచి స్తబ్దతగా ఉన్న గోపాలరావు కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతారని అందరూ భావించారు. కానీ కొన్ని అనివార్య కారణాల మూలంగా పార్టీలో చేరిక ఆలస్యం జరిగింది. ఎట్టకేలకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో గోపాల్ రావు చేరగా, ఆయనకు కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. గోపాలరావు రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. అలాగే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గోపాలరావుకు అభినందనలు తెలిపారు.



# బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠినంగా వ్యహరిస్తాం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, ఏప్రిల్ 8 :** ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు రూ. 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలోవరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడిరచారు.



# అప్పులతో ఎంతకామిా పాలన

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు




డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో



కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

---

# గ్యాస్ ధరలతో అదనపు భారం




## పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం

హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ): పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.




---

# ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం



## నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం

**కడప,ఏప్రిల్9:** ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే...రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవినవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహ రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చుయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం. కానీ తెలుగువారు శ్రీరామనవమి రోజునే ఆయన కళ్యాణం నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ జనక్ పూర్ కి 18 కిలోమీటర్ల దూరంలో 'ధనుషధామ్' అనే ప్రాంతం ఉంది. రాముడు విరిచిన శివుని ధనుస్సు ఇక్కడే పడిందని భక్తుల విశ్వాసం. ఇంతకీ చెప్పేదేంటంటే రాముడి కళ్యాణం జరిగిన ప్రదేశమే జనక్ పురి. నేపాల్ వెళ్లినవారిలో శ్రీరామచంద్రుడి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటారు. గతంలో నేపాల్ పర్యటనకు వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్రమోదీ కూడా ఈ ఆలయాన్ని దర్శించుకున్నారు.అప్పుడు ఈ ఆలయం ప్రత్యేకత గురించి పెద్ద చర్చే జరిగింది.

# కోల్‌కతాపై లఖ్‌నవూ విజయం



## • 4 పరుగుల తేడాతో గెలుపు

ఐపీఎల్ 18వ సీజన్?లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్‌కతా విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. నైట్?రైడర్స్? ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) శుభారంభం చేసినా ఆ తర్వాత ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్? ఆడాడు. వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్? ఆడాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) పరుగుల సునామీ సృష్టించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది.కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆచితూచి ఆడిన ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్.. తెలివిగా బ్యాటింగ్ చేశారు. టైట్ బౌలింగ్‌ను గౌరవించిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించింది. పవర్ ప్లేలో స్పెన్సర్ జాన్సన్‌పై ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఆచితూచి ఆడింది. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 56 పరుగులే చేసింది. ఆ తర్వాత కూడా వరుణ్‌ను గౌరవించిన ఈ ఇద్దరూ మిగతా బౌలర్లపై విరుచుకుపడ్డారు. హాఫ్ సెంచరీ ముంగిట మార్క్‌రమ్(47)ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్‌లో కవర్స్ దిశగా బౌండరీ బాదిన మిచెల్ మార్ష్.. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన అతను స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. భారీ సిక్స్‌లు బాదాడు. అతనికి తోడుగా నికోలస్ పూరన్ కూడా చెలరేగడంతో లక్నో స్కోర్ బోర్డు పరుగెత్తింది. సెంచరీ దిశగా సాగిన మిచెల్ మార్ష్‌ను రస్సెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మార్ష్ ఔటైనా.. పూరన్ తన దూకుడు కొనసాగించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్స్ బాది 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో 0,4,6,4, 6తో 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్లు కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో లక్నో 238 పరుగులకే పరిమితమైంది.

# విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం

## • అజింక్యా రహానే కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అజింక్యా రహానే.. ఇది చాలా టైట్ గేమ్ అని, విజయం కోసం ఆఖరి వరకు పోరాడమని తెలిపాడు.'ఇది చాలా టైట్ గేమ్. టాస్ సందర్భంగా నేను చెప్పినట్లే 40 ఓవర్ల పాటు పిచ్ ఒకేలా ఉంది. విజయం కోసం మేం సాయశక్తులా ప్రయత్నించాం. ఇదో గొప్ప మ్యాచ్. కేవలం 4 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యాం. 230 ప్లస్ రన్స్ చేజ్ చేస్తున్నప్పుడు వికెట్లు కోల్పోవడం అత్యం సహజం.'అని రహానే తెలిపాడు.అయితే తమ ప్రధాన స్పిన్నర్లు అయిన సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి కట్టడిగా బౌలింగ్ చేయకపోవడమే తమ విజయవకాశాలను దెబ్బతీసిందని రహానే అభిప్రాయపడ్డాడు. 'బ్యాటింగ్‌కు ఇది అత్యుత్తమైన వికెట్. అయితే మేం ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాం. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రించాం. సునీల్ నరైన్ బంతితో కాస్త ఇబ్బంది పడ్డాడు. సాధారణంగా సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ఆధిపత్యం చెలాయిస్తారు. కానీ బౌలర్లకు ఇది కఠినమైన పిచ్.'అని రహానే చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు.అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులే చేసి ఓటమిపాలైంది. అజింక్యా రహానే(35 బంతు ల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ దీప్(2/55), శార్దూల్ ఠాకూర్(2/47) రెండేసి వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రతి, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీసారు.



# ఫుల్ ఖుషీలో బెంగళూరు ఫ్యాన్స్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఆర్సీబీ 2025 ఐపీఎల్ సీజన్‌ని అద్భుతంగా స్టార్ట్ చేసింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఓడిపోయింది. ఆరు పాయింట్లతో టేబుల్‌లో మూడో ప్లేస్‌లో ఉంది. చాలా సంవత్సరాలుగా కొంతమంది స్టార్ ప్లేయర్‌లపైనే అతిగా ఆధారపడిన ఆర్?సీబీ ఇప్పుడు బ్యాలెన్స్‌డ్‌గా కనిపిస్తోంది. బలమైన జట్టును నిర్మించి, టీమ్‌ని అద్భుతంగా నడిపిస్తున్న కెప్టెన్ రజత్ పటీదార్‌కే ఈ క్రెడిట్ దక్కుతుంది. అలానే ఓ అరుదైన రికార్డును పటీదార్ సొంతం చేసుకున్నాడు. ఆర్?సీబీ ప్రస్తుత సీజన్ ప్రారంభంలో గ్రాండ్ విక్టరీలు అందుకుంది. టాప్ టీమ్‌లు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ ని హెూమ్ గ్రౌండ్‌లో ఓడించింది. వరుసగా ఈడెన్ గార్డెన్స్, చెపాక్ వాంఖడేలో అద్భుత విజయాలు సాధించింది. ఐపీఎల్ చరిత్రలో మరే ఇతర కెప్టెన్ కూడా ఒకే సీజన్‌లో ఇలా చేయలేక పోయాడు. అరుదైన ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా పటీదార్ నిలిచాడు.ఐపీఎల్‌లో ఒకే సీజన్‌లో రెండు జట్లు మాత్రమే తమ సొంత స్టేడియంలలో %ఖఖ=, జూఖ, వీ×%లను ఓడించాయి. మొదట పంజాబ్ కింగ్స్ (గతంలో కింగ్స్ %శ×% పంజాబ్ ) 2012లో ఈ ఘనత అందుకుంది. అయితే ఆ జట్టు ఇద్దరు వేర్వేరు కెప్టెన్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ హస్సీ నేతృత్వంలో ఓడించింది. తాజాగా ముంబయిపై ఆర్?సీబీ వాంఖడేలో గెలవడంతో అరుదైన రికార్డు అందుకున్న ఏకైక కెప్టెన్‌గా పటీదార్ నిలిచాడు. సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పటీదార్ కేవలం 32 బంతుల్లో 64 పరుగులు చేశాడు. అద్భుతమైన బ్యాటింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మ్యాచ్ తర్వాత ప్రజెంటేషన్ సమయంలో అతడు తన బౌలర్లకు అవార్డును అంకితం చేశాడు.పటీదార్ మాట్లాడుతూ, 'ఇది అద్భుతమైన మ్యాచ్. బౌలర్లు చూపిన ధైర్యం అద్భుతం. నిజాయితీగా చెప్పాలంటే, ఈ అవార్డు బౌలింగ్ యూనిట్‌కే చెందుతుంది. ఈ మైదానంలో బలమైన బ్యాటింగ్ జట్టును ఆపడం అంత సులభం కాదు. ఫాస్ట్ బౌలర్లు తమ ప్లాన్స్‌ని పక్కాగా అమలు చేశారు. ముఖ్యంగా చివరి ఓవర్‌లో కృనాల్ బౌలింగ్ అద్భుతంగా ఉంది.' అని చెప్పాడు.

# రోహిత్‌కు అరుదైన గౌరవం

భారత్ క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిచాడు. మహేంద్రసింగ్?? ధోనీ తర్వాత ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. వరుసగా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గాడు. దాదాపుగా 15ఏళ్లుగా భారత్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్ అనేక విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇటు టీమ్ఇండియాతోపాటు అటు ముంబయి క్రికెట్?లోనూ రోహిత్ తనదైన ముద్ర వేశాడు. ఈ నేపథ్యంలో క్రికెట్?కు అందించిన సేవలకుగానూ ముంబయి క్రికెట్ అసోసియేషన్ రోహిత్?కు అరుదైన గౌరవం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ముంబయిలో ప్రఖ్యాతిగాంచిన వాంఖడే స్టేడియంలోని ఓ స్టాండ్?కు కెప్టెన్ రోహిత్ శర్మ పేరు పెట్టాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రీసెంట్?గా ముంబయి అసోసియేషన్ కౌన్సిల్ మీటింగ్? జరిగింది. ఈ సమావేశంలోనే స్టేడియంలోని ఓ స్టాండ్?కు ప్రముఖుల పేరు పెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయట. అందులో రోహిత్ శర్మ పేరు కూడా ఉందని టాక్. క్లబ్ మెంబర్లు కూడా రోహిత్ పేరునే దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. దీనిపై ఏప్రిల్ రెండో వారంలో అధికారిక అనౌన్స్?మెంట్ రానుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే వాంఖడేలో హిట్?మ్యాన్ పేరిట ఓ స్టాండ్? చూసే ఛాన్స్ ఉంది. స్టేడియంలో దాదాపు అన్ని స్టాండ్లకు పలువురు మాజీలు, ప్రముఖుల పేర్లు పెట్టారు. దీంతో ప్రస్తుతం ప్రెసిడెంట్ బాక్స్?కు పైన ఉన్న గ్రాండ్ స్టాండ్?కు రోహిత్ శర్మ పేరు పెట్టే అవకాశం ఉంది. కాగా, వాంఖడేలో ఇప్పటికే పలువురి పేర్లు ఆయా స్టాండ్లకు ఉన్నాయి. ఈస్ట్ స్టాండ్?కు సునీల్ గావస్కర్, వెస్ట్? స్టాండ్?కు విజయ్ మర్చంట్, నార్త్ స్టాండ్?కు సచిన్ తెందూల్కర్, దిలీప్ వెంగ్?సర్కార్ పేర్లు ఉండగా, మీడియా గ్యాలరీ బాల్



ఠాక్రే పేరిట ఉంది. 2023 నవంబర్?లోనే ముంబయి క్రికెట్ అసోసియేషన్ సచిన్ లైఫ్? టైమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. నార్త్? గ్యాలరీకి సమీపంలో 22 అడుగుల ఎత్తుగల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సచిన్ యాభై ఏళ్ల జీవితానికి నిదర్శనంగా ముంబయి అసోసియేషన్ ఈ విగ్రహాన్ని స్టేడియంలో ఉంచింది.

# పాటీదార్‌పై గావస్కర్ ప్రశంసలు



2025 ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటి వరకు ఆడిన నాలుగింట్లో మూడో విజయం నమోదు చేసుకుం ది. కొత్త కెప్టెన్ రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలో టీమ్ఇండియా లెజెండరీ సునీల్ గావస్కర్ ఆర్సీబీ కెప్టెన్? పాటీదార్?పై ప్రశంసలు కురిపించాడు. మైదానంలో అతడు ప్రశాంతంగా జట్టును నడిపించడం ఆర్సీబీ విజయాలకు ఓ కారణమని అభిప్రా యపడ్డాడు.'ఓ కెప్టెన్?గా పాటీదార్?కు జట్టులో పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ జట్టు 17ఏళ్లుగా టైటిల్ సాధించలేకపోయింది. అయి తే మ్యాచ్‌లు గెలవాలంటే ఏం చేయాలో వాళ్లకు ఇప్పుడు అర్థం అయ్యింది. ప్రశాంతంగా ఉండే కెప్టెన్?తోపాటు టీమ్?లోని మిగతా సభ్యులు కూడా తమ అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తున్నారు' అని ఓ స్పోర్ట్స్? పాడ్?కాస్ట్?లో గావస్కర్ పేర్కొ న్నాడు. కాగా, ఈ సీజన్?లో తొలి మ్యాచ్?లో కోల్?కతాపై విజయం సాధించిన ఆర్సీబీ, తర్వాత చెన్నైని చెపాక్?లో చిత్తు చేసింది. 17ఏళ్ల తర్వాత చెన్నైని తమ సొంతగడ్డపై ఆర్సీబీ ఓడిం చడం విశేషం. హెూం గ్రౌండ్?లో గుజరాత్?తో ఓటమి ఎదురైనా, తాజాగా వాంఖడే వేదికగా ముంబయిపై విజ యంతో మళ్లీ గెలుపు బాట పట్టింది. అయితే వాంఖడేలో ముంబ యిపై ఆర్సీబీ నెగ్గడం గత ఆరు మ్యాచ్?ల తర్వాత ఇదే తొలిసారి.

# ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రేయస్ అయ్యర్ నామినేట్

ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ గా ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన చాలా బాగుంది. పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉంది. ఇంతలో ఐసీసీ శ్రేయస్ అయ్యర్ పేరును ఒక ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ చేసింది. ఈ అవార్డు కోసం శ్రేయస్ అయ్యర్ మరో ఇద్దరు గొప్ప ఆటగాళ్లతో పోటీ పడుతున్నాడు. అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించబడే ప్లేయర్ కు ఈ గౌరవం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియా విజయం కీలకపాత్ర పోషించాడు. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తూ శ్రేయర్ అయ్యర్ చాలా పరుగులు చేసి జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. ఈ టోర్నమెంట్‌లో మార్చి నెలలో శ్రేయస్ అయ్యర్ మొత్తం 172 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ సగటు 57.33 కాగా.. అతను 77.47 స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. టోర్నమెంట్ అంతటా అపజయం లేకుండా నిలిచింది. ఈ విజయంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర చాలా ఉంది. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగా ఐసీసీ శ్రేయస్ అయ్యర్ ను మార్చి నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ చేసింది. శ్రేయస్ తో పాటు న్యూజిలాండ్ కు చెందిన జేకబ్ డఫీ, రచిన్ రవీంద్ర కూడా నామినేట్ అయ్యారు. మరో వైపు మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్(అమెరికా), జార్జియా వాల్(ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్‌ల్యాండ్(ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు.శ్రేయస్ అయ్యర్‌తో పాటు మార్చి నెలకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు న్యూజిలాండ్ కు చెందిన ఇద్దరు ఆటగాళ్లను కూడా ఐసీసీ నామినేట్ చేసింది. మొదటి స్థానంలో రచిన్ రవీంద్ర ఉన్నాడు. రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. తన జట్టును ఫైనల్స్ కు తీసుకెళ్లడంతో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్ర 50.33 సగటుతో, 106.33 స్ట్రైక్ రేట్ తో 151 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర 3 వికెట్లు కూడా తీసుకున్నాడు.మరో ఆటగాడు జేకబ్ డఫీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేదు కానీ పాకిస్థాన్ తో జరిగిన టీ20 సిరీస్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ లో పర్యటించింది. రెండు జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్ ల సిరీస్ జరిగింది. ఈ సిరీస్ ను న్యూజిలాండ్ 4-1 తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్ లో జేకబ్ డఫీ 13 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో జేకబ్ డఫీ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో నంబర్ 1 బౌలర్ అయ్యాడు. ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లలో శ్రేయస్ అయ్యర్, రచిన్ రవీంద్ర, జేకబ్ డఫీలలో ఒకరిని ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించనుంది.

తెలుగు-వెలుగు



# అల్లు అర్జున్ బర్త్‌డే స్పెషల్



● అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా


● స్పెషల్ వీడియో విడుదల చేసిన మేకర్స్

అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా చేయనున్నట్లు అధికారికంగా వెల్లడైంది. సన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థపై ఇది రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఆయనకు విషెస్ చెప్పింది. మొత్తంగా అల్లు అర్జున్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పారు. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్పెషల్ వీడియోను విడుదల చేశారు. పుష్ప' సినిమాతో నేషనల్ అవార్డు అందుకొని అల్లు అర్జున్ ట్రెండ్ సెట్ చేశారు. దీని రెండో భాగం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బన్నీ తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. హిట్ దర్శకుడు అట్లీతో ఓ సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని ఖరారు చేస్తూ సన్ పిక్చర్స్ పోస్ట్ పెట్టింది. ఈ ప్రాజెక్ట్ వివరాలు పంచుకుంటూ ఓ వీడియో విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు వీడియోలో చూపించారు. అభిమానుల ఊహలకు అందని రీతిలో ఈ సినిమా ఉండనుందని తెలిపారు. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించ నున్నారు. దీని కోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను సంప్రదించారు. హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ నిపుణులు మాట్లాడుతూ.. ఇప్పటివరకూ ఇలాంటి స్క్రిప్ట్ ఇప్పటివరకూ చూడలే మొదట అల్లు అర్జున్ ,అట్లీ, నిర్మాత కళానిధి మారన్ కలిసి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు చూపించిన మేకర్స్.. ప్రీ ప్రోడక్షన్ పనుల కోసం లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను సంప్రదించినట్లు చూపించారు. ఇందులోనే అల్లు అర్జున్‌కు స్క్రీన్ టెస్ట్ చేసిన చేయగా.. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ చూస్తుంటే.. గ్రాఫిక్స్ ప్రధాన పాత్ర పోషించబోతున్నట్లు తెలుస్తుంది.

# గర్ల్ ఫ్రెండ్ అంటూ ఎవరూ లేరు

● శ్రీలీలతో అఫైర్‌పై


ఆర్యన్ కార్తీక్ పరోక్ష సంకేతం



ప్రేమించుకోవడం విడిపోవడం, డేటింగ్ చేయడం, అన్ని కుదిరితే పెళ్ళి చేసుకోవడం సినీ ఇండస్ట్రీలో కామన్. ఇక, హీరో, హీరోయిన్‌లు కలిసి ఓ రెండు సార్లు బయట కనిపించారు అంటే చాలు.. పుకార్లు స్టార్ట్ అవుతాయి.. వాళ్లు ఏ పని మీద మీట్ అయ్యారు అనేది పక్కన పెడితే.. ఇష్టం వచ్చినట్లు ఊహించు కుంటారు. వీటిపై కొందరు రియాక్ట్ అవుతారు మరి కొందరు అస్సలు పట్టించుకోరు. కాగా, ప్రస్తుతం బాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా హీరో కార్తిక్, నటి శ్రీ లీలతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే, అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ షూటింగ్ సమయంలో కార్తిక్- శ్రీ లీల మధ్య మంచి పరిచయం ఏర్పడింది.. ప్రస్తుతం వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై వీరిద్దరూ ఎక్కడా కూడా స్పందించలేదు. తాజాగా ఓ హిందీ ఛానల్ తో ముచ్చటించి కార్తిక్ ' ఇండస్ట్రీలో నేను ఒక్కడినేనా.. ఇంకా చాలా మంది ఉన్నారు.. వారి గురించి ఎవరూ ఇలాంటివి రాయరు.. నా గురించి మాత్రమే అందరూ పిచ్చి వార్తలు రాస్తుంటారు అని మండిపడ్డారు. ఇక, ఇక్కడ నన్ను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరు అని కార్తిక్ ఆర్యన్ అన్నాడు. బాగా వినండి అందరికీ చెబుతున్నా.. ఇండస్ట్రీలో నాకు సినీ బ్యాగ్రౌండ్ లేదు, సోదరులు, స్నేహితులు, గర్ల్ ఫ్రెండ్ ఎవరు లేరని తేల్చి చెప్పాడు. వీటిని నిరూపించు కోవాల్సిన అవసరం నాకు లేదు.. ఎందుకంటే ఇలాంటి అబద్ధపు పుకార్లు పుట్టించే వారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అంటూ పరో క్షంగా శ్రీ లీలతో డేటింగ్ మ్యాటర్ కి పుల్‌స్టాప్ పెట్టాడు కార్తిక్ ఆర్యన్.

# సుహానా ఖాన్‌కు తల్లి పాత్రలో దీపిక

బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పుతోన్న దీపికా పదుకొణె తల్లి పాత్రలో దర్శనమివ్వ బోతోంది. . 2007లో 'ఓం శాంతి ఓం' చిత్రంతో ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే తన అందం నటనతో హిందీ ప్రేక్షకులను కట్టిపడేసింది. తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ అనతి కాలంలోనే టాలెంట్ తో కోట్లల్లో అభిమానులను సంపాదించు కుంది. అంతేకాదు బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటు-న్న హీరోయిన్ కూడా దీపికనే. తాజాగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్న దీపిక చివరగా తెలుగులో 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో నటించి దక్షిణాది ఆడియెన్స్‌ను కూడా ఫిదా చేసింది. అయితే ఇలాంటి స్టార్ హీరోయిన్ తాజా సమాచారం ప్రకారం తల్లి పాత్రలో నటించబోతుందట.. బాలీవుడ్ హిట్ జోడీల్లో షారుక్ ఖాన్, దీపికా పదుకొణెల జంట ముందు వరుసలో ఉంటు-ంది. వీరిద్దరి కాంబినేషన్ వచ్చిన 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్ ప్రెస్','పఠాన్' లాంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు ఎంతో అలరించగా. ఇప్పుడు ఈ జోడీ మరోసారి తెరపైకి రానుందట. షారుక్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో 'కింగ్' అనే మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపిక ఓ ప్రత్యేక పాత్రలో నటించబోతున్నట్టు సమాచారం. అది కూడా సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసిందట చిత్రబృందం. ప్రతీకార నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నటించడానికి దీపికా కూడా చాలా ఉత్సాహంగా ఉందట. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చర్చలు చేస్తోందట చిత్రబృందం. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.




# మోహన్‌లాల్‌కు జోడీగా మాళవికా మోహన్



- నెటిజన్ల విమర్శలను తిప్పికొట్టిన నటి

ఈ మధ్య సీనియర్ హీరోలకి సరైన జోడి దొరకడం లేదు. వారి వయస్సుకి సరిజోడు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు యంగ్ హీరోయిన్స్‌తో జట్టు-కడుతున్నారు. అప్పుడు కొంత నెటిజన్ల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఆ వయస్సులో యంగ్ భామలతో రొమాంటిక్ ఏంటని తిట్టిపోస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తుండగా, ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు- మాళవిక మోహనన్ తెలియజేస్తూ మాళవిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. ముసలి హీరోలు వారి వయసుకు తగిన పాత్రలు కాకుండా ఇలాంటి వాటిపై ఎందుకు ఆసక్తి చూపిస్తారో అని అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. అయితే ఈ కామెంట్‌పై మాళవిక మోహనన్ సీరియస్‌గా రెస్పాండ్ అయింది. సినిమాలో అతను నన్ను ప్రేమిస్తాడు అని నీకెవరైన చెప్పారా, నువ్వే ఏవో కథలు అల్లేసుకొని ఏది పడితే అది మాట్లాడుతున్నావ్.. నువ్వు ఏదో ఊహించుకొని అవతలి వారి నిందిస్తున్నావు అంటూ ఘాటు-గానే బదులిచ్చింది మాళవిక. ఆ తర్వాత ఈ కామెంట్స్ డిలీట్ చేసినట్టు అర్థమవుతుంది. మాళవిక గతంలో కూడా నెటిజన్స్‌కి గట్టిగానే బదులిచ్చింది. తనపై ఎవరైన నెగెటివ్ కామెంట్ చేస్తే అస్సలు ఊరుకోదు. ఈ అమ్మడి కెరియర్ ఇప్పుడు మంచి జోష్‌లో ఉంది. తెలుగు, తమిళంలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తుంది. ఇక 'హృదయపూర్వం' సినిమా విషయానికి వస్తే, దీనికి సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆంటోని పెరుంబవూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది 'తంగలాన్', 'యుద్ర' సినిమాలతో ప్రేక్షకులను అలరించిన మాళవిక మోహనన్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'సర్దార్ 2' వంటి క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తూ ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది.

# బిజీగా ఉంటేనే.. ప్రశాంతంగా ఉంటా...



● నటి రకుల్ ప్రీత్ మనసులో మాట

నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకుని వెళ్లింది.ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు.తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకుల ఆదరణ పొందడానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. చిత్రపరిశ్రమలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి. ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ అవకాశాలు అందుకుంటున్నారు. ఇటీవలే 'మేరే హస్బెండ్ కీ బీవీ'తో పలకరించారు. ఈ సినిమాకు ఆమె భర్త జాకీ భగ్నానీ నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆమె అజయ్ దేవ్‌గణ్, మాధవన్‌లు ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. అలాగే నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న రామయణలోనూ ఆమె శూర్పణఖగా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656